



AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక






సంపుటి : 02 సంచిక : 252, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, వెల రూ. 2 రూ/ శుక్రవారం - 20 - 09 - 2024 సెల్ : 9441626873 , 8333857773

Published From thirupathi : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఇజ్రాయెల్ ప్రధాని సహా కీలక వ్యక్తుల హత్యకు ఇరాన్ కుట్ర.. ప్రకటించిన షిన్‌బెట్

ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు హత్యకు ఇరాన్ కుట్ర పన్నినట్లు అంతర్గత నిఘా సంస్థ షిన్‌బెట్ ఏజెన్సీ ప్రకటించింది.



ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు హత్యకు ఇరాన్ కుట్ర పన్నినట్లు అంతర్గత నిఘా సంస్థ షిన్‌బెట్ ఏజెన్సీ ప్రకటించింది. ఇరాన్ హిట్‌లిస్ట్‌లో రక్షణ మంత్రి యోవా గల్లాంట్, షిన్‌బెట్ డైరెక్టర్ రోనెన్ బార్ ఉన్నట్లు పేర్కొంది.ముఖ్యంగా హమాస్ రాజకీయ చీఫ్ మిగతా..2లో

## ఢిల్లీ సీఎంగా.. 21న ఆతిశీ ప్రమాణస్వీకారం

దేశ రాజధాని ఢిల్లీలో మరో రెండు రోజుల్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది.

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రి గా సెప్టెంబరు 21న ప్రమాణం చేయనున్నారు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో మరో రెండు రోజుల్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రి గా సెప్టెంబరు 21న ప్రమాణం చేయనున్నారు.ఈమేరకు పార్టీ గురువారం అధికారికంగా వెల్లడించింది. మిగతా..2లో

## మహాభారతంలో దుర్యోధనుడి క్రూరత్వంలా రేవంత్ ప్రవర్తన

**రైతుల పోరుబాటతో కాంగ్రెస్ వెన్నులో వణుకు..**
**అధికార పార్టీపై నిప్పులు చెరిగిన హరీశ్**
**ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు.**



హైదరాబాద్, : ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ లేఖ రాశారు. మాజీ సీఎంపై రేవంత్ దూషణలు, కించపరచే వ్యాఖ్యలు చేయడం అతని దిగజారుడుతనానికి నిదర్శనమంటూ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఒక రూల్ గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్‌కే చెల్లుతుంది అంటూ హరీష్ లేఖలో పేర్కొన్నారు.

### లేఖలో హరీష్ రావు

కాంగ్రెస్ పార్టీ తనే ప్రవచించిన ప్రమాణాలను పాటించకపోవడం ద్వంద ప్రమాణాలకు నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్రవాది అని వ్యాఖ్యలు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందన్నారు. రాజకీయాల్లో దిగజారుడు విమర్శలను తీవ్రంగా ఖండించిందన్నారు. రాజ్యాంగ విలువలను దిగజారుస్తున్నారని మొసలి కన్నీరు కార్చిందనినారు. అలాంటి దూషణలే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తే హై కమాండ్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీ డబల్ స్టాండర్డ్స్ కాదా అని నిలదీశారు. ఢిల్లీలో ఒక రూల్ గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్‌కే చెల్లుతుందని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధమన్నారు. మిగతా..2లో

## వైసీపీ హయాంలో రాష్ట్రంలో భయంకర పరిస్థితులు

**100 రోజుల పాలన.. 1000 అడుగులు ముందుకు**
**ఈ నెల 20 నుండి 26 వరకు కూటమి ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఉండాలని సూచన**



కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కావొస్తోంది. ఈ వంద రోజుల్లో పాలనాపరంగా 1000 అడుగులు ముందుకు వేశామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈనెల 20వ తేదీ నుండి 26 వరకు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే వాటిని ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తే పాలన ఎలా ఉంటుందో ఈ 100 రోజులు ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులంతా నెలకు పది రోజుల పాటు ప్రజల్లో ఉండాలని టీడీపీ అధినేత ఆదేశించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరితో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కూటమి ప్రజాప్రతినిధులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసగించారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో భయంకర పరిస్థితులు నెలకొన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. తనను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారని గుర్తు చేశారు. పరామర్శకు పవన్ కల్యాణ్ రాకుండా బుక్ చేసుకున్న విమానాన్ని రద్దు చేశారని తెలిపారు. రోడ్డు మార్గాన వస్తుంటే నందిగామలో అడ్డుకోవడంతో పవన్ రోడ్డుపై పడుకుని ధర్నా చేశారని గుర్తు చేశారు. సాధారణంగా షూటింగ్‌లో చేయాల్సినవి.. నిజ జీవితంలో కూడా చేసి పోరాట యోధునిగా పవన్ నిలిచారని కొనియాడారు. రాజకీయాల్లోకి పవన్ ఒక ఆశయంతో వచ్చారని తెలిపారు. 2014లో టీడీపీ, బీజేపీ పొత్తుపెట్టుకున్న సమయంలో జనసేనాని ఓట్లు చీలకుండా ఉండేందుకు పోటీ చేయకుండా అభ్యర్థుల తరపున ప్రచారం చేశారని బాబు గుర్తు చేశారు. రాజమండ్రి జైల్లో తనను కలిసి వచ్చిన అనంతరం రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారని గుర్తు చేశారు. అప్పుడే ప్రజలు గెలవాలి.. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించుకున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. దీనిలో భాగంగా సీట్ల సర్దుబాటుతో పాటు ఇతర అంశాల్లో కూడా ఎక్కడా చిన్న సమస్య రాకుండా చూసుకున్నామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఆలోచించినట్లు బాబు పేర్కొన్నారు. మోదీ 3వ సారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని, కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకుందని తెలిపారు. కేంద్రంలో మనం అనుకున్న ప్రభుత్వం రాకుండా ఉంటే వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కష్టంగా ఉండేదని చంద్రబాబు అన్నారు. మిగతా..2లో

## తిరుమల లడ్డూ ప్రసాదంపై టీడీపీ, వైసీపీ నీచ రాజకీయాలు

- తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం
- లడ్డూ తయారీకి జంతువుల నూనెలు వాడారన్న సీఎం చంద్రబాబు
- చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల




తిరుమల శ్రీవెంకటేశ్వరుడి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం నడుస్తోంది. ఈ పవిత్రమైన లడ్డూ ప్రసాదం తయారీకి జంతువుల నూనెలు వాడారని స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేయడం కలకలం రేపింది.

## భగవంతుడి సన్నిధిలో ప్రమాణం చేయడానికి మేం సిద్ధం.. చంద్రబాబు సిద్ధమా?



- తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న చంద్రబాబు
- తిరుమలను వైసీపీ అపవిత్రం చేసిందన్న సీఎం
- రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారుతారన్న సుబ్బారెడ్డి
- జులైలో నాసిరకం నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై టీటీడీ వేటు

తిరుమల శ్రీవేంకటేశ్వరసామి లడ్డూ ప్రసాదంలో గత ప్రభుత్వం జంతువుల కొవ్వు కలిపేదన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. రాజకీయంగానూ చంద్రబాబు వ్యాఖ్యలు మిగతా..2లో

## జమిలీ ఎన్నికలతో రాష్ట్ర సమస్యలకు ప్రాధాన్యత

- దేశంలో జమిలీ ఎన్నికలు నిర్వహణ దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయడం స్వాగతించదగిన పరిణామం అని కేంద్ర మంత్రి, స్టేట్ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.
- దేశవ్యాప్తంగా ఐదేళ్లపాటు ఏదో ఒకచోట ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల కోడ్ అమల్లో ఉంటోందని దీని వల్ల విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక ప్రభుత్వ నిర్ణయాలకు ఆటంకంగా ఉందన్నారు.



దేశంలో జమిలీ ఎన్నికలు నిర్వహణ దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేయడం మిగతా..2లో

## కశ్మీర్ యువత చేతుల్లో ఇక రాళ్లు ఉండవు

**జమ్ముకశ్మీర్ రూపురేఖలు మారుస్తున్నాం**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై మరోసారి ధ్వజమెత్తారు.

ఈ కేంద్రపాలిత ప్రాంతం అభివృద్ధికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.



శ్రీనగర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై మరోసారి ధ్వజమెత్తారు. ఈ కేంద్రపాలిత ప్రాంతం అభివృద్ధికి తమ ప్రభుత్వం

## వంద రోజుల పాలనలో మధ్యతరగతి ప్రజలపై ప్రత్యేక దృష్టి



**కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు కేంద్రం పెట్టుబడి సాయం చేస్తోందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు.**

రాజమహేంద్రవరం: కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు కేంద్రం పెట్టుబడి సాయం చేస్తోందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జాబితా ప్రకారం మూడు విడతలుగా రూ.6 వేలు ఇస్తున్నట్లు చెప్పారు.రాజమహేంద్రవరంలో నిర్వహించిన మిగతా..2లో

## తెలంగాణ వడ్డించిన విస్తరి

**వ్యవసాయ కుటుంబాలు ఉపాధి, వ్యాపార రంగాల్లోనూ ఎదగాలి**

తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరి వంటిదని.. చైనా బయట పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా నిలిచేందుకు అనేక అనుకూలతలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి చెప్పారు.

2028 నాటికి వార్షిక బడ్జెట్‌ను రూ.7 లక్షల కోట్లకు చేరుస్తాం

స్కిల్స్ యూనివర్సిటీ కోసం రూ.500 కోట్ల కార్పస్ ఫండ్ సేకరిస్తాం

అప్పట్లో ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేవి

ఇప్పుడు ఇక్కడ ఎకరం అమ్మితే.. ఏపీలో వందెకరాలు కొనొచ్చు..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం వడ్డించిన విస్తరి వంటిదని.. చైనా బయట పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా నిలిచేందుకు అనేక అనుకూలతలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డి చెప్పారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల రంగం బలోపేతంతో వేగంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తామని పేర్కొన్నారు. ఎంఎస్‌ఎంఈల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగు పర్చి.. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను 2028 నాటికి రూ.7 లక్షల కోట్లకు చేర్చడం లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో 'తెలంగాణ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పాలసీ%-%2024'ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పరిశ్రమల శాఖ అధికారులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ భేటీలో పారిశ్రామిక ప్రగతికి సంబంధించిన పలు అంశాలను సీఎం ప్రస్తావిం చారు.

### పెట్టుబడులతో సంపద పెంచుతాం

"ఏ రంగంలోనైనా పాలసీ లేకుండా పురోగతి సాధ్యం కాదు. ఎంఎస్‌ఎంఈలో పెట్టుబడులు రాబడుతూ సంపద పెంచడంతోపాటు దళితులు, గిరిజనులు, మహిళలను ప్రోత్సహించే వాతావరణం సృష్టిస్తాం. భేషజాలకు పోకుండా గత ప్రభుత్వం చేసిన మంచి పనులు కొనసాగిస్తూ.. నష్టం చేసే విధానాలను తొలగిస్తాం. పారిశ్రామిక అభివృద్ధితోనే తెలంగాణ ఆర్థికంగా బలోపేతం అవుతుంది.." అని సీఎం రేవంత్ చెప్పారు. వ్యవసాయ రంగంపై ఎక్కువ మంది ఆధారపడటంతో రైతులకు ప్రభుత్వపరంగా ఎన్ని విధాలుగా సాయం అందించినా వారి పరిస్థితి మిగతా..2లో

## 'ఏకలవ్య' విద్యార్థులకు మెరుగైన శిక్షణ



**దేశవ్యాప్తంగా ఉన్న ఏకలవ్య పాఠశాలలను మెరుగైన సౌకర్యాలతో మార్పులు చేసే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.**

దేశవ్యాప్తంగా ఉన్న ఏకలవ్య పాఠశాలలను మెరుగైన సౌకర్యాలతో మార్పులు చేసే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.గురువారం సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల ఏకలవ్య పాఠశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మిగతా..2లో

అఖండ భూమి

శుక్రవారం 20 09 2024

## స్వచ్ఛతహీసేవపైపలుస్కూళ్ళలో విద్యార్థులకు ఎంఈఓల అవగాహన



### విద్యార్థులచే చేయించిన ప్రతిజ్ఞ

వేపాడ సెప్టెంబర్ 19:- కేంద్ర ప్రభుత్వం ఈనెల 17నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకూ అమలు చేస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలపై మండల విద్యాశాఖాధికారులు జి. జగదీశ్వరరావు, పి. బాల భాస్కరరావులు మండలంలోని వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింగరాయి, రాయుడుపేట తదితర గ్రామాల పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి పాఠశాలల పరిసరాల పరిశుభ్రతపైన, ఆరోగ్య జాగ్రత్తల పైన అవగాహన కల్పిస్తూ వ్యక్తిగత పరిశుభ్రతపైన పలు సూచనలు చేశారు. అలాగే ఎంఈఓ జగదీశ్వర రావు రాయుడుపేట పాఠశాలలో చెక్ లిస్టును పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను, వర్క్ బుక్స్ ను, పీఎం పోషణను గమనించారు. అలాగే ఎంఈఓ బాల భాస్కరరావు సింగరాయి ఎంపీయూపి స్కూలును సందర్శించి పాఠశాల పరిసరాలకు, తరగతి గదులు, టాయ్ లెట్స్ ను పరిశీలించారు. విద్యార్థులచే తెలుగు ఇంగ్లీషు చదివించడం,రాయించడం, చతుర్విధ ప్రక్రియలు చేయించడం, పాఠశాల చెక్లిస్టు ను పలిసీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## నేటి నుండి "ఇది మంచి ప్రభుత్వం "కార్యక్రమం

### మాజీ ఎమ్మెల్యే" గిడ్డి ఈశ్వరి"



సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను , మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "ఇది మంచి ప్రభుత్వం"అని వినూత్న కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నారని పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తెలిపారు. ఈనెల 20 నుండి చేపట్టబోయే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గిరిజన ప్రాంత ఆరాధ్య దైవం మోదకొండమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి పాడేరు నియోజకవర్గం లో ఉన్న చింతపల్లి జికె విధి కొయ్యూరు జిమాడుగుల పాడేరు మండలాల ఎన్ డి ఏ కూటమి మండల అధ్యక్షులు, క్లస్టర్ ,యూనిట్, బూత్ కమిటీలు, సీనియర్ నాయకులు రాష్ట్ర , జిల్లా,నాయకులు తాజా మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు అభిమానులు పాడేరు లో ప్రారంభమయ్యే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి అందరూ హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే గడ్డి ఈశ్వరి ఈ సందర్భంగా తెలియజేశారు

## ఆంగ్ల ఉపాధ్యాయురాలు సన్మానం...



ఎస్ రాయవరం మండలం అఖండ భూమి న్యూస్ సెప్టెంబర్ 19: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎలమంచిలి నందు జరిగిన ఇంగ్లీష్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశము నందు ఇటీవల అనకాపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన సిహెచ్ విమలాదేవి( ఎస్ ఎ ఇంగ్లీష్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ధర్మవరం అగ్రహారం ని సన్మానించి సత్కరించిన రాంబిల్లి రాయవరం ఎలమంచిలి మండలాలకు చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు. కార్యక్రమంలో ఇంగ్లీష్ కాంప్లెక్స్ చైర్మన్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని , విమలా దేవి విద్యార్థులు పాఠశాల కోసం ఎంతో కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు . పలువురు ఉపాధ్యాయులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు

## కొయ్యూరులో అన్న సమారాధన నిమజ్జనం కార్యక్రమం





### 7500లకు వేలంపాటలో లడ్డు దక్కించుకున్న" మొట్టడం అబ్బాయి దొర"

కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : మండల కేంద్రమైన కొయ్యూరులో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి వినాయక ఆలయం వద్ద గురువారం భారీ ఎత్తున అన్న సమరాతన కార్యక్రమం ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. అనంతర బొజ్జ గణపయ్యను గ్రామ పుర వీధుల్లో ఊరేగిస్తూ యువతీ యువకులు నృత్యాలతో డీజే డాన్సులతో మారు మ్రోగించారు గ్రామంలో మహిళలు భక్తిశ్రద్ధలతో వారదులు పోసి పసుపు కుంకుమలతో గణనాథుని పూజించారు కుటుంబం సమేతంగా భక్తులు పాల్గొన్నారు రాజేంద్రపాలెం సింగవరం వరకు కొనసాగించారు ముందుగా ఆయురారోగ్యాలతో సకల సంపదలతో కలిగి ఉండాలని భావించే భక్తులు స్వామివారి ప్రసాదాన్ని 7500 రూపాయలకు గ్రామానికి చెందిన మొట్టడం అబ్బాయి దొర దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక యూత్ కమిటీ సభ్యులు సర్పంచ్ మాకాడ బాలరాజు మొట్టడం అశోకు ముట్టడం రాజశేఖర్ అనిసిటి చిరంజీవి మేడిపోయిన చిన్న సత్యనారాయణ కాటం కనకారావు తోట దొరబాబు ముట్టడం అబ్బాయి దొర ముట్టడం వేరే ఇతర ఉప్పల రాజేష్ అనిశెట్టి నాగయ్య తదితరులు పాల్గొని ఎంతో ఆహ్లాదకరంగా నిమజ్జనా కార్యక్రమం నిర్వహించారు

## నేడు రైతులకు రాజ్మా సబ్సిడీ విత్తనాలు పంపిణీ

### వ్యవసాయ అధికారిని బి ఉమాదేవి



కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : మండలంలోచీడిపాలెం రైతు భరోసా కేంద్రంలో నేడు గిరిజన రైతాంగానికి రాయితీ రాజ్మా విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఉమాదేవి ఒక ప్రకటనలోతెలిపారు. మండలంలోని బూదరాళ్ల, మర్రివాడ ,పంచాయతీల పరిధి మారుమూల గ్రామాల్లో గిరి రైతాంగం రాజ్మా సాగు చేపడుతున్నారన్నారు. ప్రస్తుతం రాజ్మా సాగుచేపట్టే సమయం సమీపించడంతో ఆయా పంచాయతీల రైతాంగానికి రాయితీ విత్తనాలు పంపిణీకు చర్యలు చేపట్టామన్నారు. ఈ మేరకు రైతాంగానికి పంపిణీ చేసేందుకు విత్తనాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. నేటి ఉదయం 11 గంటలకు చీడిపాలెం రైతు భరోసా కేంద్రంలో రాజ్మా రైతాంగానికి రాయితీ విత్తనాలు పంపిణీ చేయనున్నట్లు వ్యవసాయ అధికారిని ఉమాదేవి తెలిపారు. ఈ అవకాశాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని అమె ఈ సందర్భంగా కోరారు.

## చట్రాపల్లి వరద బాధితులకు సహాయం



### గంగవరం గ్రామస్తులు

కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : తుఫాను కారణంగా కొండ చరియలు విరిగిపడి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న చట్రాపల్లి వాసులకు గంగవరం ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు గత వారంలో 8వ తేదీన కురిసిన భారీ వర్షాలకు అల్లూరి జిల్లా జీకే వీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగిపడడంతో గ్రామస్తులంతా నిరాశ్రయులైన సంగతి తెలిసిందే. కొండచరియలు విరిగి ఇళ్లపై పడటంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రిలో చేరడంతో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఇతర ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి పరిశీలించడంతో పాటు బాధితులను పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రకృతి మిగిల్చిన విషాదానికి నిరాశ్రయులైన గ్రామస్తులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేసేందుకు కొయ్యూరు మండలం మంప పంచాయితీ గంగవరం వాసులు సంకల్పించారు. బుధవారం సాయంత్రం గ్రామాన్ని సందర్శించిన గంగవరం యువత గ్రామస్తులందరికీ నిత్యావసర సరుకులతో పాటు కొద్దిపాటి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విపత్కర సమయాలలో కష్టాల పాలైన వారికి తమవంతు సహాయ సహకారాలు అందజేయాలనే ఉద్దేశంతో గ్రామస్తులమంతా ఏకమై ఈ సహాయాన్ని అందజేసినట్లు గ్రామానికి చెందిన లోవరాజు తదితర పెద్దలు తెలిపారు. సర్వం కోల్పోయిన చట్రాపల్లి బాధితులకు ప్రతి ఒక్కరూ సేవా భావంతో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని గంగవరం వాసులు కోరుతున్నారు. నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ సహృదయంతో ముందుకు రావాలని యువత విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన వంటిపల్లి పాపారావుకి శుభాకాంక్షలు తెలిపిన, ఘనంగా సన్మానించిన సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ చల్లా



ఆలమూరు సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ మురళీకృష్ణ రైస్ మిల్ అధినేత వంటిపల్లి పాపారావుని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఆలమూరు సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు. ఈ సందర్భంగా డాక్టర్ చల్లా మాట్లాడుతూ ఎందరికో సహాయసహకారాలు అందజేస్తున్న ఆలమూరు శ్రీమంతుడు వంటిపల్లి పాపారావు రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆకాంక్షిస్తున్నామని సాయిబాబా ఆలయ కమిటీ వారు అన్నారు, ఈ సందర్భంగా గురువారం సాయిబాబా ఆలయ కమిటీ వారు వంటిపల్లి పాపారావుకి దుశ్శాలువా కప్పి, మహారాజ టోపి పెట్టి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు, ఆ షిరిడి సాయిబాబా ఆశీస్సులతో మా వంటిపల్లి పాపారావు మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని కమిటీ వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కాలా అప్పారావు, సెక్రటరీ కొమ్మిశెట్టి లక్ష్మణరావు, జాయింట్ సెక్రటరీ చిలకమర్తి వాసుదేవరావు, ట్రెజరర్ నార్కెడిమిల్లి వెంకన్నబాబు, కమిటీ సభ్యులు శిరిగినీడి పట్టాభిరామయ్య, ఎలుగుబంట్ల సత్యనారాయణ, గంగుల రామ్ కుమార్, తోరాటి శివ, ఏలూరి బాలయ్య, కొపనాతి శ్రీరామమూర్తి, నార్గాని సెంథిల్ కుమార్, కడియాల వెంకట సాయికృష్ణ, ఎరుకొండ గణేష్, పావులూరి సుబ్రహ్మణ్యం మరియు డాక్టర్ చల్లా తనయుడు సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా డా. బోయి భీమన్న జయంతి



సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలో గురువారం పద్మ భూషణ్ డా. బోయి భీమన్న జయంతి సందర్భంగా అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ , ఆంధ్రప్రదేశ్ డా. బోయి భీమన్న జీవిత సాఫల్య ప్రభుత్వ పురస్కార గ్రహీత డా. కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య గురువారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్య అక్షరమన్నఆశించిన రచనలు చేసిన బోయి భీమన్న మారుమూల పల్లెలో దళిత కులంలో పాలేరు ఇంట పుట్టి, సాహిత్యమే పొందినట్టి అక్షరాల ఆలోచన ఆశయాల అన్వేషణ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన భీమన్న, గౌరవ సన్మానాలు అందుకున్న కవి నీవన్న మతాల కంటే మానవత్వమే మిన్నని భిన్నత్వంలో ఏకత్వం మన దేశమని ఆత్మగౌరవంతోనే మనుగడ సాధ్యమని జీవితాంతం జాతీయ వాదిగా ఉండాలని, ఆలోచన ఆకాంక్షల బోయి భీమన్న గుడిసెలు కాలిపోతున్నై కవితా ఝరి భీమన్న దళిత జాతి ఆత్మ గౌరవం భీమన్న అజరామం నీ అక్షరం అరుణోదయం నీ అక్షరం ఆలింగణం నీ సాహిత్య ప్రస్థానం దళిత ప్రజల స్ఫూర్తిదాయకం భావపద అక్షర రూపం భీమన్న అని ఆయన సాహిత్య సేవలను కొనియాడారు.

## కొత్త గోల్లవిడిపిలో పౌష్టికాహార పక్షోత్సవాలు



యర్రగొండపాలెం సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : యర్రగొండపాలెం మండలంలోని గోళ్లవిడిపి అంగన్వాడీ కేంద్రం పరిధిలో గురువారం పౌష్టికాహార పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ కెవి సుబ్బమ్మ మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు. తద్వారా పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని చెప్పారు. స్థానికంగా దొరికే మునగాకులో ఎక్కువ పోషక విలువలు ఉంటయని తెలిపారు. మునగాకు ఆరోగ్యానికి మంచిదన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ను అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. గంజి పారవేయకుండ తాగడం గానీ లేదా కుక్కర్లో అన్నం వండుకోవడం గానీ చేయాలన్నారు. దీని ద్వారా బియ్యంలో ఉన్న పోషక విలువలు శరీరానికి అందుతాయని తెలిపారు. ప్రభుత్వం తరుపున చేస్తున్న రాగిపిండి, అటుకులు, ఖర్జురం, చక్కిలు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త గోళ్లవిడిపి ఎంయూపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలు నాయక్, సైన్సు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ఏఎన్ఎం పుల్లమ్మ అంగన్వాడీ కార్యకర్తలు మూర్తమ్మ, గీత, ఆశా కార్యకర్త శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల భూములను పరిశీలించిన తహసీల్దార్



యర్రగొండపాలెం సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి పంచాయితీ పరిధిలోని 34 మంది సుగాలి చెంచు గిరిజన రైతులకు 2008లో జరిగిన భూ పంపిణీ కార్యక్రమంలో అప్పటి ప్రభుత్వం పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు.అయితే వారికి అప్పట్లో 518 సర్వే నెంబర్ లో భూములు చూపించారు.అప్పటి నుంచి రైతులు ఆ భూములలో వివిధ రకాలైన పంటలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.వాస్తవానికి గిరిజనులకు ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాల్లో సర్వే నెంబర్ 678/6 ఉంది.దీంతో ఈ పంట నమోదు చేయించుకోవడానికి తీవ్ర సమస్యగా మారిందని గిరిజనులు వాపోతున్నారు.అలాగే అతివృష్టి,అనావృష్టి సంభవించి పంటలు నష్టపోయిన సమయంలో ప్రభుత్వం నుంచి అందే పరిహారం సైతం అందడం లేదు.ఈ క్రమంలో సుగాలి గిరినులు గత కొన్నేళ్లుగా తమ పాసు పుస్తకాల్లో ఉన్న సర్వే నెంబర్ ను సాగులో ఉన్న సర్వే నెంబర్ ను ఒకే నెంబర్ కేటాయించాలంటూ అధికారులను పలు సార్లు కోరుతూ వచ్చారు.దీంతో గురువారం యర్రగొండపాలెం తహశిల్దార్ ఎం హరిబాబు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళ్లి గిరిజన భూములు పరిశీలించారు.రికార్డులు తనిఖీ చేశారు.1బి, ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబిలలో ఉన్న వివరాలు పరిశీలించి గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే రెవెన్యూ సిబ్బందికి వెంటనే ఆ భూములను సర్వే చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విఆర్వో వసుంధర,సర్వేయర్ పి రవితేజ రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వేపాడ జడ్పీ హైస్కూల్లో నేటినుండి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు.

### పీడీలతో సమావేశం ఏర్పాటు చేసిన మండల విద్యాశాఖ అధికారులు.



వేపాడ,సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : మండల కేంద్రం వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 20,21 తేదీలలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14,అండర్ 17 బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఈ పోటీల నిర్వహణ కొరకు మండల విద్యాశాఖ అధికారులు జి.జగదీశ్వరరావు,పి.బాల భాస్కర రావులు మండలంలో గల అన్ని పాఠశాలల పీడీలతో మండల విద్యా వనరుల శాఖ భవనంలో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థి,విద్యార్థునులు సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పీడీలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం



### జియో వ్యవస్థాపకులు రామకృష్ణ

వేపాడ సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామకృష్ణ కోరారు. నియోజక వర్గంలోని లక్కవరపుకోట మండలం కళ్ళేంపూడి గ్రామంలో గల పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం కోనేరు గట్టు చుట్టూ గురువారం ఇరవై ఐదు కొబ్బరి మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సందర్భంలోనూ మొక్కలను నాటడం పెంపకం అలవాటుగా చేసుకోవాలని కోరారు. ఇపుడు మంచి మనసుతో కొల్లా పుష్ప రాణి పుట్టినరోజు, వారి దివంగత భర్త కొల్లా వెంకట రమణ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జియో వ్యవస్థాపకులు బి.రామకృష్ణ చెప్పారు. గుడి, కోనేరు ఉన్న చోట 108 కొబ్బరి మొక్కలు ఇస్తున్నామని, మొక్కలను నాటి సంరక్షించగల ఔత్సాహికులు జియో సంస్థ ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో వాసవీ క్లబ్బు వనితా ప్రాంతీయ కార్యదర్శి వి.సుశీల, వార్డు సభ్యుడు గుడిసె జోగారావు, బొబ్బిలి అప్పారావు, జి.సాయి ప్రసాద్, యేదువాక శ్రీను, పాల్గొన్నారు.

## వీలుపర్తి ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు.



వేపాడ,సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : మండల కేంద్రం వేపాడ విద్యుత్ ఉపకేంద్రంలో వీలుపర్తి ఫీడర్ 11కే.వీ మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు తెలిపారు. ఈ విషయాన్ని వీలుపర్తి ఫీడర్ పరిధిలో గల వెల్దాం ,పెద దుంగాడ, చిన దుంగాడ, చామలాదేవి అగ్రహారం, వావిలపాడు ,చామలా పల్లి ,కడకొండ,వెంకయ్యపాలెం ,పోతుబందిపాలెం , కరకవలస, మారిక తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఈ విషయాన్ని గమనించి విద్యుత్ ఉద్యోగులకు వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు కోరారు.

## అంకమ్మగూడెంలో పౌష్టికాహార మాసోత్సవాలు



యర్రగొండపాలెం అఖండ భూమి:యర్రగొండపాలెం మండలంలోని చెన్నుపల్లి,అంకమ్మగూడెం అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం పౌష్టికాహార వసోత్సవాలు సార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో పద్మావతి మాట్లాడుతూ రాగులు, సజ్జలు, జొన్నలు, చిరు ధాన్యాలు ఎక్కువగా ఉంటే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అటువంటి పౌష్టికాహారంను మనం ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించుకోవచ్చని తెలిపారు. ఫలితంగా వ్యాధులకు దూరంగా ఉ ంచవచ్చునని చెప్పారు. పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. పలు రకాల ఆకుకూరలు, కాయగూరలు, పండ్లతో పాటు పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలుపుతూ గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు అక్షరభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో సార్డ్ సంస్థ ఏపిఎం మందా మరియబాబు, సూపర్ వైజర్ మరియ కుమారి, సిబ్బంది వెంకట్రావు, సుభాషిణి, గురవమ్మ, చంద్రావతితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాటర్ ట్యాంకులు క్లీనింగ్ పనులు

### సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి,సత్యనారాయణ

### కొయ్యూరు అల్లూరి జిల్లా



సెప్టెంబర్ 19: (అఖండ భూమి): మండలంలో వెలగల పాలెం పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లోనూ మంచినీటి ట్యాంకులు ట్యాంకులు క్లీనింగ్ క్లోరినేషన్ పనులు చేయించడం జరిగిందని సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి తెలిపారు. రావి మాను పాలెం, కొత్తపాలెం, సీ కాయపాలెం మంచినీటి ట్యాంకులన్నింటినీ శుభ్రం చేయించి క్లోరినేషన్ పనులు మమ్మల్ని చేయించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా గ్రామాల్లో ప్రతి వీధిలోను పిచ్చి మొక్కలను తొలగించి డ్రైనేజీల్లో బ్లీచింగ్ వంటివి వేయించడం జరిగిందని ఆమె తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని అలాంటప్పుడే ఎటువంటి రోగాలు దరి చేరమని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణపతి సూపర్ సర్పంచ్ ఇరవాడ సత్యనారాయణ వార్డ్ మెంబర్లు వి కొండబాబు రాంబాబు ఎస్ వెంకటేశ్వర్లు ఆనంద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 20 09 2024

## సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ కార్యక్రమం....



ఎస్ రాయవరం మండలం అఖండ భూమి న్యూస్ సెప్టెంబర్ 19: మండలంలో ఎలమంచిలి వ్యవసాయ డివిజన్లో ఎస్ రాయవరం మండలం సర్వసిద్ధి గ్రామంలో ఆత్మ వారి ఆధ్వర్యంలో వరిలో సమగ్ర సస్యరక్షణ పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి సౌజన్య తెలిపారు. గురువారం ఉదయం సర్వసిద్ధి గ్రామం పంట పొలాలలో శాస్త్రవేత్తలతో కలిసిన పరిశీలించారు అనంతరం వారి రైతులకు పలుకు సూచనలు చేశారు రైతులు వరిలో భాస్వరం పొటాష్ ఎరువులు సార్ చేయబడిన మెతాదుల లో తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు ఈ వాతావరణానికి పొడి తెగులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి రైతులు వరుణ్ చుట్టూ ఉన్న గట్టుపై ఉన్న కలుపుకుని కోసివేసి తెగులు గమనించినట్లయితే నివారణకు హెక్స కొనజోల్ రెండు మిల్లీలీటర్ నీటిని చొప్పున కలిపి పిచికారి చేసుకోవలన్నారు పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగాలు పై రైతులు అవగాహన కలిగించాలి. రైతులకు ఇత్తన ఉత్పత్తి తో రైతుల ముఖ్యంగా కల్తీ విత్తనాలు వెయ్యడం తో పాటు విత్తన ఉత్పత్తిలో రైతుల ముఖ్యంగా కల్తీ ఏరి వేత చేసు కొవడం పై సూచించారు రైతులు గ్రామీణ ఉత్పత్తి 11 లో నాణ్యమైన సొంత విత్తనాలను తయారు చేసుకునే లాగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ ఏ బీ ఏం ప్రజనన శాస్త్ర వ్యవసాయ అధికారి సౌజన్య డి ఆర్ సి విజేత వి ఏ ఎ దినకర గ్రామ సర్పంచ్ అభ్యుదయ రైతులతో పాటుగా విస్తరణ అధికారులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన పథకం తనిఖీ..





### ఎస్ఎంసి చైర్మన్ దాదిపోగు నవీన్

వెల్దుర్తి సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని గురువారం ఎస్ఎంసి కమిటీచైర్మన్ దాది పోగు రాజేష్ ఆకాస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ.. పేద పిల్లల కోసం ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనంలో ఎటువంటి నాణ్యత లోపం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పేద విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేయాలని భోజన నిర్వాహకులకు సూచించి ఈఎస్ఎంసి కమిటీ చైర్మన్ దాది పోగు రాజేష్ భోజన రుచి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్జున్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీలతో మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థినీలను కోరారు. విద్యను సక్రమంగా అభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఎంసి చైర్మన్ విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ ఏజెన్సీలు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## సారా బట్టిలపై దాడులు 2000 వేల లీటర్లు బెల్లపు ఊట ధ్వంసం







### గొలుగొండ అనకాపల్లి జిల్లా

సెప్టెంబర్ 19(అఖండభూమి): మండలంలో ఏటిగైరంపేట పంచాయతీ శివారు ముంగర్లపాలెం గ్రామం పరిసర ప్రాంతాల్లో నాటు సారా బట్టిలపై గొలుగొండ ఎస్ఐ పి రామారావు తన సిబ్బంది తో కలిసి మెరుపు దాడి చేశారు. ఈ మేరకు ఎస్ఐ పి రామారావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ముంగర్లపాలెం పరిసర ప్రాంతం కొండ పై సారా తయారీ బట్టిలు ఉన్నాయి అన్నా ముందస్తు సమాచారంతో తన సిబ్బంది తో కలిసి దాడులు చేయగా సుమారు 2000 వేలు వరకు బెల్లపు ఊట లభ్యం అయిందని దీంతో బెల్లపు ఊట స్వాధీనం చేసుకుని ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ రామారావు వెల్లడించారు. గ్రామాల్లో సారా, బెల్టు షాపులు నిర్వహించినట్లు అయితే వెంటనే సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ పేర్కొన్నారు.

## సౌత్ జోన్ యోగా పోటీలకు జ్ఞాన భారతి విద్యార్థి



సెప్టెంబర్ 19(అఖండ భూమి) ఇచ్ఛాపురం: స్థానిక జ్ఞాన భారతి సీబీఎస్సీ సీనియర్ సెకండరీ స్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థి పాలెపు సాయి జగదీష్ చెన్నైలో జరుగుతున్న సి బి ఎస్ ఈ సౌత్ జోన్ క్లస్టర్ 7 పోటీలలో పాల్గొనేందుకు తరలి వెళ్లాడు. ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థికి ఆల్ ద బెస్ట్ చెబుతూ " విజయోస్తు" కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్ఞాన భారతి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి, సీఈవో జోహార్ ఖాన్ విద్యార్థి సాయి జగదీష్ కు ఆశీర్వాదం అందించి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐ బి పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా,మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ పండా తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు డ్వాక్రా మహిళల చీరల వితరణ.




### యస్ రాయవరం..,



న్యూస్ సెప్టెంబర్ 19 (అఖండ భూమి) :విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధపడ్డారు డ్వాక్రా మహిళలు. అనకాపల్లి జిల్లా, యస్ రాయవరం మండలం పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన గ్రామైక్య సంఘం 2 కు చెందిన 35 సంఘాల సభ్యులు చీరలు వితరణ చేసేందుకు నిర్ణయించారు. గ్రామైక్య సంఘం వీఓఏ బొడ్డా కుమారి నేతత్వంలో 150 కొత్తచీరలను సభ్యులు వితరణ చేశారు. వీటిని విజయవాడలోని బాధితులకు అందచేసే నిమిత్తం ఈ రోజు ప్యాకింగ్ చేపట్టినట్లు వీఓఏ కుమారి తెలిపారు. కష్టకాలంలో బాధితులకు సహాయం చేయాలనే తలంపుతో కార్యక్రమం చేపట్టగా, స్పందించిన గ్రూపుల సభ్యులకు ఆమె అభినందన కృతజ్ఞతలు తెలిపారు. గతంలో గ్రూపు సభ్యురాలి కుమారుడు అనారోగ్యం పాలవగా ఆ కుటుంబానికి సభ్యులంతా కలసి ముప్ఫై వేల రూపాయలు అందించినట్లు తెలిపారు. గ్రూపు సభ్యురాలి భర్త హఠాన్మరణం చెందగా ఆ కుటుంబాన్ని ఆదుకునే దిశగా ఇరవై ఐదు వేల రూపాయల ఆపన్న హస్తం అందించారన్నారు. కరోనా మహమ్మారి బారి నుండి రక్షించేందుకు గ్రూపు సభ్యులంతా స్వంత డబ్బులతో మాస్కులు కుట్టి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు భూపతిరాజు మాధురిదేవి,యేజర్ల ప్రభావతి, యేజర్ల మంజు, పి లక్ష్మీనరసయ్యమ్మ, పి దేవి, యస్ సాయి లక్ష్మి, పి లక్ష్మి, యస్ సుభద్ర వై సూర్యకుమారి, 35 గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## యువతను తన పాటలతో అలరిస్తున్న

# వర్ధమాన యువ గాయకుడు హనుమాన్

### అమలాపురం వాస్తవ్యుడు...






అమలాపురం సెప్టెంబర్ 19 (అఖండభూమి) : బాలసుబ్రమణ్యం నాకు ఆదర్శ మంటూ గాయకుడు హను మాన్.అమలాపురం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.అమలాపు రం పట్టణం కొంకాపల్లి ప్రాంతా నికి చెందిన హనుమాన్ హైద రాబాదులో తాను సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ గాయకుడిగా తెలుగు,తమిళ్,హిందీ,మల యాళం భాషలలో పాటలు పాడుతూ ఉన్నాననితెలిపారు. దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం తనకు ఆద ర్శమని తెలిపారు.సినిమాల లో పాడిన పాటలను కొన్ని పాడి అలరించారు.పాటలతో ఓరుగా జోరుగా..కిమ్స్ లో ఈవెంట్. జరుగుతుందని అందుకు హైదరాబాద్ నుండి వచ్చానని మా బ్యాండ్ బ్యాచ్ కిమ్స్ లోవున్నారని గురువారం సాయంత్రం కిమ్స్ యూత్ ను పాటలతో ఆకట్టుకుంటానని సింగర్ హనుమాన్ తెలిపారు. చిన్నప్పటి నుండి పాటలు పాడాలని ఆశతో బాలు ను ఇన్స్పిరేషన్ గా తీసుకుని సినిమాల్లో పాటలు పాడుతూ ఫ్రెండ్స్ తో కలిసి కొన్ని వందల ఈవెంట్లు చేసామని తెలియ జేసారు.కార్యక్రమంలో డాక్టర్ గొలకోటి రంగారావు మాట్లాడు తూ మన అమలాపురం నుండి వెళ్లి దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లోనూ మన అమలాపురం యొక్క ఉనికిని చాటుతున్న హనుమాన్ ఇంకా ఎన్నో పాట లను అద్భుతంగా పాడి అద్భు తమైన పేరు సంపాదించుకో వాలని కోరారు.ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ మాట్లాడుతూ వర్ధమాన గాయ కులు హనుమాన్ మా ప్రెస్ క్లబ్ కు రావడం చాలాసంతోషమని సినిమా ఇండస్ట్రీలో మరింత పేరు తెచ్చుకోవాలని కొనియా డారు.మాజీ ప్రెసిడెంట్ రంబాల సత్యనారాయణ మాట్లాడుతూ అమలాపురం నుండి వెళ్లి అమలాపురం పేరు సత్తా సాటుతున్న కళాకారుల్లో వర్ధమాన కళాకారుడుగా హనుమాన్ కు అభినందనలు తెలియజేశారు.సినిమా నటులు త్రిమూర్తులు మాట్లాడుతూ గాయకులు గానే కాకుండా నటులుగా కూడా హనుమాన్ ను చూడాలను కుంటున్నామని అంతేకాకుండా అమలాపురం నుండి హైదరా బాదు వచ్చిన నటులను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో (కిమ్స్) డాక్టర్ గొలకోటి రంగారావు, సుంకర ప్రసాద్, కొండేపూడి సత్యనారా యణ,రంబాల నాగ సత్యనా రాయణ,గారపాటి పండు బాబు,కడలి సూరిబాబు, స్వతంత్ర టీవీ హరి, వెలుగు మూర్తి, శర్మ, లాడెన్,బిగ్ టీవీ మట్టపర్తి రమేష్, వర్ధమాన గాయకుడు హనుమాన్ కు ఘనంగా సాలువా కప్పి బొకేల తో సన్మానించారు.

## కేంద్ర ప్రభుత్వ వద్ద ఉంచుకున్న 25 వేల కోట్ల రూపాయలు సహారా పేమెంట్స్ తక్షణం విడుదల చేయాలి






అమలాపురం సెప్టెంబర్ 19 (అఖండ భూమి): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సహారా ఇండియా పరివార్ వారు దేశం మొత్తంగా ఖాతాదారులకు పేమెంట్ చెల్లించకుం డాజాప్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం పోర్టల్ యాప్ రిలీజ్ చేసి సంవత్సరం కావస్తున్న 25 వేల కోట్ల రూపా యలు ప్రభుత్వం వద్ద ఉంచు కుని పేమెంట్ అవని కారణం గా ఏజెంట్లు చాలా ఇక్కట్లు పడుతూ ఉపాధి కోల్పోయిన కారణంగా సుంకర పాలెం బ్రాంచ్ సీనియర్ వడ్డీ ఏడు కొండలు ,కాకినాడ బ్రాంచ్ నుంచి కే అప్పారావు, తాడే పల్లిగూడెం కు చెందిన సత్యనారాయణ పెద్దాపురం కు చెందిన డి. శ్రీనివాస్ ,గోకవరం కుచెందినరవిబాబు, రాజమండ్రి కి చెందిన ప్రభావతి ఆధ్వర్యం లో గురువారం మెంబెర్ ఆఫ్ పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాదుర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. తరువాత ఫీల్డ్ వర్కర్స్ అమలాపురం ఎంపీ కార్యాల యానికి చేరుకొని సహారా ఇండియా ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం నుండి రావల సిన బకాయి పేమెంట్లు గురించి వివరించారు.సహారా ఇండియా పెండింగ్ పేమెంట్స్ రాక అనేక వేల కుటుంబాలు తీవ్ర స్థాయి లో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మా ఆవేదన కేంద్ర ప్రభుత్వ అధికా రుల వద్దకు తీసుకువెళ్లి ,విష యాలన్నీ చర్చించి పెండింగ్ బకాయ పేమెంట్స్ 25వేల కోట్ల రూపాయలు తక్షణము కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇప్పించే విధంగా కృషి చేయాలని కోరారు ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి ఖాతాదారులకు పేమెంట్ చెల్లించి కార్యకర్తలకు జీవన ఉపాధి కల్పించాలని కోరారు ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ సహారా ఇండియా పరివార్ ఖాతాదారులు అందరికీ ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేటట్టు చూస్తానని ఈ విషయం తప్పకుండా ప్రభు త్వం దృష్టిలోకి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని,ఈ విష యంలో ఎవరు కూడా ఆందోళ న చెందవలసిన పనిలేదని హరీష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కోనసీమ జిల్లాతూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం ఐదు జిల్లాల కార్యకర్తలుపాల్గొన్నారు.

# మేదర్ల ను ప్రభుత్వం ఆదుకోవాలి














**అంతరాష్ట్ర మహేంద్ర మేదర సంఘం ప్రపంచ వెదురు దినోత్సవం భారీ ర్యాలీ - సమావేశం**

ఇచ్ఛాపురం సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : : ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా అంతరాష్ట్ర మహేంద్ర మేదర సంఘ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇరు రాష్ట్రాలకు చెందిన మేదర సంఘ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బంగ్లా రోడ్డు దగ్గర నుంచి రోటరీ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మేదర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం రోటరీ హాల్లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేధారకుల సంఘం నాయకులు మాట్లాడారు.. ప్రపంచ పర్యావరణహితానికి మేదర్లు వెదురుతో తయారుచేసిన వస్తువులు వాడేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని కోరారు. మేదర వృత్తికి అత్యవసరమైన వెదురును సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తమను షెడ్యూల్ కులాలలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘ ప్రముఖులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ భరతానంద స్వామీజీ, టిడిపి బీసీ మేదర సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ ఏసుబాబు, కన్వీనర్ కోయలి రామారావు , అంతర్రాష్ట్ర మహేంద్ర సంఘం అధ్యక్షులు తెల్లి ధర్మారావు, కార్యదర్శి తెల్లి వెంకటకృష్ణ, కోశాధికారి కోయలి కృష్ణ కుమార్, , సలహా కమిటీ ప్రతినిధులు తెల్లి బలరాం, తెల్లి వైకుంఠ రావు, యాదవ్ చంద్రరావు, యాదం చంద్రరావు, యాదవ్ కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ గోవిందమ్మకు న్యాయం జరిగెంతవరకు పోరాటం ఆగదు ఎమ్మార్పీఎస్

### చలో కలెక్టరేట్ అంటూ ముక్తకంఠంతో గర్జించిన దళిత ప్రజా సంఘాలు..







కర్నూలు ప్రతినిధి సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : దళిత గోవిందమ్మకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి దాది పోగు నవీన్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ....దళిత గోవిందమ్మను వివస్త్రను చేసి ఘటన యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకునేలా ఉంది.ఈ ఘటనలో స్త్రీలు ఒక స్త్రీ పట్ల అనుసరించిన తీరు యావత్ స్త్రీ సమాజమే సిగ్గుపడేలా ఉంది.కర్నూలు జిల్లా, పెద్దకడుబూరు మండలం, కల్లుకుంట గ్రామంలో 2023 ఫిబ్రవరి 14 న మాదిగ కులానికి చెందిన ఈరన్న, చాకలి కులానికి చెందిన నాగలక్ష్మి లు కులాంతర వివాహం గ్రామ పెద్దల సహకారంతో పెళ్లి చేసుకోవడం జరిగింది. దీనిని జీర్ణించుకోలేని బీసీ కులాల వారు అందరూ కలిసి కక్షతో ఒక పథకం ప్రకారం ఊర్లోకి వచ్చిన దళిత గోవిందమ్మను బీసీ మహిళలందరూ కలిసి స్తంభాన్నకి కట్టేసి వివస్త్రను చేశారు.ఈ ఘటన లో పాల్పడిన మరికొంతమంది నిందితులను తక్షణమే ఎఫ్ఐఆర్లో చేర్చి అరెస్టు చేయాలి అని అదేవిధంగా 1. సెక్షన్లు బి.ఎన్.ఎస్ 109 (2), 61( 1),(2), మరియు ఎస్సీ ఎస్టీ యాక్ట్ 2015. 3 (2) (%ఎ%). క్రింద కేసు నమోదు చేయాలి. గోవిందమ్మ కుటుంబానికి ప్రాణా రక్షణ కల్పించాలి అదేవిధంగా ఈ కేసును సుమోటోగా తీసుకొని నిష్పక్షపాతంగా బాధితురాలికి న్యాయం చేయాలి అడిషనల్ స్థాయి నుండి అధికారులు చే విచారణ చేపట్టాలి.గ్రామాల్లో నిరంతరం పోలీస్ పికేటింగ్ ఏర్పాటు చేయాలి.బాధిత మహిళ గోవిందమ్మ, చెప్పిన ప్రకారం అసలైన ముద్దాయిలందరిని ఎఫ్ఐఆర్ లో చేర్చాలని. కలెక్టరేట్ ఎదుట జిల్లా నుంచి తరలివచ్చిన వందలాదిమంది దళిత నాయకులు కార్యకర్తలు అందురు కలిసి కలెక్టట్ ఎదుట ధర్నా చేయడం జరిగింది. తదనంతరం దళిత జేఏసీ నాయకులందరూ కర్నూలు జిల్లా సర్వోన్నత అధికారైనటువంటి కలెక్టర్ కి దళిత ప్రజా సంఘాలు జిల్లా నాయకులు అయిన జయన్న, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు.నవీన్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాదిగ,, ఏపీ ఎమ్మార్పీఎస్ జయన్న జయరాజు కృపయ్య గుండు పోగుల రంగన్న (అలియాస్) నేపాల్ మాదిగ, రాజు ఎస్కేల్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ప్రశాంత్ లక్ష్మీనారాయణ, సమతా సైనిక దళ నాయకులు రంగయ్య, మాలమహానాడు నాయకులు నరసన్న, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు బతుకమ్మ ఛార్లెస్ అందరూ కలిసి కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పందికోన ఈరన్న, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసన్న, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజ్, కృపాయ్య, రాజు,ఏజేకల్, ఖలేబూఅదే విధంగా పెద్దకడూబూరు గ్రామ దళిత ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 20 09 2024

## 33% రిజర్వేషన్లు బీసీల సమగ్ర వృద్ధి తెలుగుదేశం
# పార్టీ లక్ష్యం నలగాటి మల్లికార్జున నాయుడు



యర్రగొండపాలెం సెప్టెంబర్ 19(అఖండ భూమి): బీసీల సమగ్ర వృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం మొదటి నుండి టిడిపికి వెన్నెముకలా ఉన్న బీసీల సమగ్ర అభివృద్ధికి వారిని ఇంకా ఎక్కువ రాజకీయ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో చట్టసభల్లో బీసీలకు 33% రిజర్వేషన్లు కల్పనకు నిన్న జరిగిన రాష్ట్ర క్యాబినెట్లో నిర్ణయం తీసుకొని ఉభయ సభల్లో తీర్మానించి కేంద్రానికి నివేదించాలని తీసుకున్న నిర్ణయం హర్షనీయం అలాగే రాష్ట్రంలో తొలి నామినేటెడ్ పదవి బీసీ వర్గానికి చెందిన పి కృష్ణయ్య రిటైర్డ్ ఐఏఎస్ గారిని రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డ్ చైర్మన్గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు ఇట్లు మీ నలగాటి మల్లికార్జున నాయుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధికార ప్రతినిధి

# వాల్మీకి చర్చా సమావేశానికి తరలి రండి..

### రాష్ట్ర వాల్మీకి ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు..



వెల్దుర్తి సెప్టెంబర్ 19 (అఖండ భూమి) : రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వాల్మీకి చర్చా సమావేశాలలో భాగంగా కర్నూల్లో జరుగుతున్నటువంటి వాల్మీకుల చర్చ సమావేశానికి తరలిరావాలని వాల్మీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు పిలుపునిచ్చారు. గురువారం వెల్దుర్తికి వచ్చిన ఆయన వాల్మీకులతో కలిసి చర్చించడం జరిగింది. ముందుగా వెల్దుర్తి సీఐ బి మధుసూదన్ రావు కు డిమాండ్లతో కూడుకున్న పోస్టల్ వాల్ పేపర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా క్రాంతి నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. వాల్మీకులు ఐక్యంగా ఉండి.. పోరాటాలు చేయాల్సిన ఆసన్నం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మికులను మోసం చేశాయని తెలిపారు. సెప్టెంబర్ 22 వ తేదీన జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు. ఏర్పాటు చేయనున్న వర్క్ షాప్ కు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిసింహనాయుడు, గోపీనాథ్ నాయుడు, ప్రతాప్ నాయుడు, తదితర వాల్మీకులు పాల్గొన్నారు.

# 27 లోగా రైస్ మిల్లర్ లు నగదు లేదా బియ్యం రూపంలో చెల్లించాలి

**జిల్లా కలెక్టర్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (అఖండ భూమి): డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు ఈనెల 27వ లోగా నగదు లేదా బియ్యం రూపంలో చెల్లించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మిల్లర్లను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం 2021-22,2022-23 ఖరీఫ్ డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో సీఎంఆర్ పెండింగ్ బకాయిలపై సమావేశం నిర్వహించారు. డిఫాల్ట్ అయిన రైస్ మిల్లర్లు చెల్లించకపోతే ఈనెల 27తర్వాత వడ్డీతో నగదు చెల్లించడానికి అనుమతించబడుతారని చెప్పారు. బకాయిలు చెల్లించడంలో విఫలమైతే వారిపై ఆర్ఆర్ చట్టం ప్రయోగిస్తామని డిఫాల్ట్ మిల్లర్స్ ను అదనపు కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు,మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి లో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం







బెల్లంపల్లి సెప్టెంబర్ 19(అఖండ భూమి): గురువారం రోజు బెల్లంపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ 2024 లో భాగంగా పోచమ్మ చెరువు వద్ద వాటర్ బాడీ మరియు ఆ చుట్టూ వున్నా పరిసరాలను శుభ్రం చేయడం తో పాటుగా క్లీనింగ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగినది.అందులో భాగంగ 14వ వార్డు లో ఇంటి ఇంటికి వెళ్లి తడి,పొడి చెత్తను వేరుగా చేసి మునిసిపల్ వాహనానికి అందించే విధముగా బస్తి ప్రజలకు అవగాహాన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమములో ఛైర్పర్సన్ జక్కుల శ్వేతా శ్రీధర్, కమీషనర్ కే.శ్రీనివాస రావు,4వ కౌన్సిలర్ అస్మా షేక్,14వ వార్డు కౌన్సిలర్ బొడ్డు నారాయణ,మరియు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

# కల్కి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (అఖండ భూమి): స్వర్ణయుగ శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవాన్ దేవాలయం ఆధ్వర్యంలో ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా నేడు పాత బస్టాండ్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ 6 నెలల నుండి పౌర్ణమి అన్నదాన కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని పౌర్ణమి అన్నదానం వలన వంశాభివృద్ధి జరుగుతుందని కుటుంబానికి మంచి జరుగుతుందని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నేటి అన్నదానానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతి పౌర్ణమికి 251 చెల్లించి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించేవారు 98496 01438 నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.400 మందికి అన్నదానాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,సిద్ధంశెట్టి శ్రీనివాస్,దోమకొండ శ్రీనివాస్,పంపరి లక్ష్మణ్,మామిడి రాకేష్,కొడిషాల గంగాధర్,రాజేశం, లు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి



### పట్టణ ఎస్సై విజయలక్ష్మి
### సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సాగిన మహిళా సంఘం ర్యాలీ

భద్రాచలం,సెప్టెంబర్ 19(అఖండ భూమి): మహిళల కోసం ఏర్పడ్డ చట్టాలను అధ్యయనం చేసి సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ఎస్సై విజయలక్ష్మి కోరారు. ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూడో మహాసభ సందర్భంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా ప్రదర్శన ర్యాలీని ఎస్సై విజయలక్ష్మి ప్రారంభించగా ర్యాలీ అగ్రభాగాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళతో పాటు జిల్లా ప్రధాన నాయకత్వం నిలిచిన ఈ ర్యాలీని ప్రారంభిస్తూ పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి మాట్లాడుతూ... మహిళలందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం నినదించటం అభినందనీయమని అన్నారు.ప్రస్తుత సమాజంలో మహిళలు అన్నిట్లో సమానంగా నిలుస్తున్నారని అదే ఈ దేశ అభివృద్ధికి మూలమని అభిప్రాయపడ్డారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖలో అనేక విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ లతో పాటు సఖి సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల రక్షణ కోసం 24 గంటల పాటు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.మహాసభల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీలో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రేలా నృత్యంతో పాటు కోలాటాలు నిర్వహిస్తూ హక్కుల కోసం నినదిస్తూ పట్టణంలో పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సభను నిర్వహించారు.

# బుద్ధారం గ్రామములో ఘనంగా జరిగిన పోషణ కార్యక్రమం



ప్రజా ప్రతినిది(అఖండ భూమి) సెప్టెంబర్19: హన్వాడ మండలం బుద్ధారం గ్రామములో ఐ. సి.డి.ఎస్ మరియు ఐ. సి.ఐ. సి ఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైతు వేదిక లో పోషణ మాసం కార్యక్రమము ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమము లో ఐ. సి.డి.ఎస్ సూపర్వైజర్ ఎం. యాదమ్మ ముఖ్య అతిథి గా హాజరయ్యారు, ఏ. ఎన్. ఎమ్ సావిత్రి మరియు ఐ.సి.ఐ.సి.ఐ ఫౌండేషన్ ప్రతినిధి రవి కుమార్ ప్రత్యేక ఆహ్వానిథులుగా పాల్గొని పోషణ మాసంలో భాగంగా గర్భిణీ స్త్రీలు,బాలింతలు మరియు కిశోర బాలికలకు సరైన పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది అదేవిదంగా గ్రామ గర్భిణీలకు సీమంతాలు , అన్న ప్రసానాలు చేయడం జరిగింది, పోషక విలువలు గల కూరగాయలు, పండ్లు, గుడ్లు పిండి వంటకాలు చిరు ధాన్యాలు ప్రదర్శించడం జరిగింది . ఈ కార్యక్రములో అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, ఆశ హెల్త్ వర్కర్లు, కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

# రైతులు పంట నమోదు (ఈ కే వై సి ) రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి కె సుధారాణి
### గొలుగొండ అనకాపల్లి జిల్లా



సెప్టెంబర్ 19(అఖండ భూమి): మండలం లో రైతులు ఖరీఫ్ పంట నమోదు ఈ కే వై సి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె సుధారాణి తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో రైతు సేవా కేంద్రాలు వద్ద అగ్రికల్చరల్ అసిస్టెంట్లు పంట నమోదు ఈ కే వై సి నమోదు చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 23 వ తేదీ వరకు జరుగుతుందన్నారు. రైతులకి ప్రతి సంవత్సరం ఖరీఫ్ పంటను రిజిస్టర్ చేసుకోవాలని ఎ ఓ తెలిపారు.అదేవిధంగా రైతులు ఈ రిజిస్టర్ చేసుకున్న పంటను తప్పనిసరిగా మీ యొక్క ఓటీపీ ద్వారా లేక వేలిముద్రలు సేకరించి ఈకే వేసి చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు. ప్రతి రైతు తమ దగ్గర్లోని రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులు సందర్శించి తప్పకుండా ఈ కేవైసి చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అన్నారు. ఈ కేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం వారి తరఫున వచ్చే అనేక రాయితీలు అనగా పంటల భీమా ధాన్యం కొనుగోలు ప్రకృతి వైపరీత్యాల వలన ఏమైనా పంట నష్టం జరిగినా ఈ నమోదు రైతులకు ఈ కేవైసీ చేసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. అందువలన ప్రతి రైతు ఈ విషయాన్ని గమనించి దగ్గరలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి పంటను ఈకేవైసీని చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ నెల 23 వరకు ఈ కే వై సి నమోదు చేయించుకోవడానికి సమయం ఇచ్చింది కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎ ఓ సుధారాణి వెల్లడించారు.

# చేతివృత్తిదారులకు సువర్ణ అవకాశాలు
# శిక్షణ పొంది ఉపాధిని సొంతం చేసుకోండి

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు,సెప్టెంబర్ 19(అఖండభూమి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు బీసీ డెవలప్మెంట్ అధికారిని ఇందిరాతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కమ్మరి కుమ్మరి వడ్రంగి నాయి బ్రాహ్మణ రజక వడ్డెర అవసలి కంసాలి,కంచరి పూసల శిల్పులు జాలరి బెస్తవారు మేదరి మేర ఉప్పరి వారు ఇంటి నిర్మాణ పనులు ఉన్నవారు తదితరులు ఈ పథకానికి అర్హులుగా గుర్తిస్తారు మొత్తం 16 కులవృత్తుల వారికి ఈ పథకం వర్తిస్తుంది లబ్ధిదారులు ముందుగా కామన్ సర్వీస్ సెంటర్ లో నమోదు చేసుకోవాలి నమోదు చేసుకునేందుకు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రేషన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంకు పుస్తకము కుల దృవీకరణ పత్రం తీసుకోవాలి.ఇలా కామన్ సర్వీస్ సెంటర్ లో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు ముందుగా మాస్టర్ ట్రైనీలతో ఐదు నుంచి 8 రోజులు పాటు శిక్షణ ఇస్తారు శిక్షణ సమయంలో రోజుకి 500 రూపాయల ఉపకార వేతనం అందజేస్తారు.తరువాత ధ్రువీకరణ పత్రము మరియు గుర్తింపు కార్డు కూడా అందజేస్తారు.శిక్షణ తర్వాత వీరికి 15వేల రూపాయల విలువగల యంత్ర సామాగ్రిని ఆయా చేతి వృత్తులను బట్టి వారికి అందజేస్తారు ఆ తరువాత లక్ష రూపాయల వరకు సంబంధిత బ్యాంకు ద్వారా రుణవును అందజేస్తారు ఈ రుణాన్ని లబ్ధిదారులు 18 వాయిదాలతో ఐదు శాతం వడ్డీతో చెల్లించవలెను.

**బ్యాంకు రుణం లక్ష రూపాయలు**
**వడ్డీ శాతం ఐదు శాతం**

మొదటి నెల 5000 మరియు 417 రూపాయలు రెండో నెల అసలు 95000 మరియు 5000 మరియు 396 రూపాయలుఈ విధంగా 18 వాయిదాలలో లబ్ధిదారులు బ్యాంకు రుణమును చెల్లి చెల్లిస్తే.. మరల బ్యాంక్ వారిద్వారా ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణాన్ని అందిస్తుంది ఇట్టి బ్యాంకు రుణాన్ని లబ్ధిదారులు 35 వాయిదాలలోఐదు శాతం వడ్డీతో చెల్లించాల్సి ఉంటుంది.ఉదాహరణకు బ్యాంకు రుణం రెండు లక్షలు వడ్డీ ఐదు శాతం మొదటి నెల 5550 మరియు 833 రూపాయలు రెండవ నెల అసలు 1,94,44 మరియు రూ 550 రూపాయలు మరియు 810 రూపాయలు ఇలా బ్యాంకు రుణాన్ని తీర్చాల్సి ఉంటుంది.కాటమయ్య (రక్ష భద్రతా సామాగ్రి )పథకం కల్లుగీత కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు గౌడ కులస్తులకు నూతనంగా కాటమయ్య(రక్ష భద్రతా సామాగ్రి)అనే పథకాన్ని ప్రవేశపెట్టింది గౌడ కులంలో 18 సంవత్సరాల నుండి తాటి చెట్టు ఎక్కి కళ్ళు తీస్తారో వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది కళ్ళు గీత కార్మికులకు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుంచి కిందపడే గాయాలు పాలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు కాబట్టి వారు తమ కులవృత్తిని కొనసాగాలించడానికి ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.ఈ పథకంలో భాగంగా పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా వందమందిని మంజూరు చేయాలని లక్ష్యంతో నిర్ణయించారు.ఒకవేళ సంబంధిత నియోజకవర్గం లో గౌడ కులంలో 18 సంవత్సరాలు నిండిన తాటి చెట్టు ఎక్కి కళ్ళు తీసేవారు లేకుంటే జిల్లాలో మరొక నియోజకవర్గ నుండి తీసుకోవచ్చు .ఆప్కారి శాఖ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారు సంయుక్తంగా కలిసి పని చేస్తారు.ఆప్కారి శాఖలో నమోదు కాని వారు ఎవరైనా ఉన్నా కూడా వారిని నేరుగా ఎమ్మెల్యే ద్వారా రిఫర్ చేయబడుతూ ఈ పథకానికి అర్హులుగా గుర్తించడం జరుగుతుంది.ఇలా గుర్తించిన వారిని కలెక్టర్ ఆమోదంతో మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ కల్లుగీత కార్మికుల ఫైనాన్స్ కార్పొరేషన్ హైదరాబాద్ వద్దకు పంపడం జరుగుతుంది.ఆ తర్వాత కలెక్టర్ ఆమోదం పొందిన వారికి నూతన యంత్ర పరికరాలతో తాటిచెట్టు ఎక్కేందుకు శిక్షణ మాస్టర్ ట్రైనీలతో ప్రభుత్వం అందిస్తుంది శిక్షణ తీసుకున్న వారికి కాటమయ్య రక్ష భద్ర సామాగ్రిని సుమారు రూ.12000 విలువ చేసే సామాగ్రిని విడతలవారీగా అందజేస్తారని జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారిని ఇందిర ఎమ్మెల్యేకు వివరించారు..ఈ అవకాశాలను నియోజకవర్గం జీవించే వారు సద్విని చేసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు.

# సోలిపూర్ లో ఛీ ఛీ కంపు కంపు.. పట్టించుకోని అధికారులు

### రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం
### కోరలు చాచిన కాలుష్యం..
### కాలుష్య కుంపటిగా డంప్ యార్డు..
### కరువైన నియంత్రణ తీవ్ర దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు..





ప్రజాప్రతినిధి సెప్టెంబర్ 19 (అఖండ భూమి): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పురపాలక సంఘం పరిధిలో ఐదవ వార్డ్ సోలిపూర్ గ్రామంలో డంపింగ్ యార్డ్ కాలుష్య కుంపటిగా తయారైంది రహదారిపై నిత్యం ప్రయాణించే వారిపై విషపూరిత వాయువులు వెదజల్లుతుంది.ప్రజల ఆరోగ్యాలకు హానికరంగా మారిన వాయు కాలుష్యంపై స్థానికులు రైతులు చేసిన ఫిర్యాదులపై నియంత్రణ కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో కంపు కొట్టకుండా చేస్తున్నారే తప్ప డంపింగ్ యార్డ్ దగ్గర లో ఉన్న మా పరిస్థితి ఏంటని స్థానిక పురపాలక సంఘం పరిధిలో డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్తాచెదారం ఇతర వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా పడి ఉన్న ఈ దీంతో కొంతకాలంగా కాలుతున్న ఈ వ్యర్థాలనుండి దట్టమైన పొగలు వెలువడుతున్నాయి.. ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రయాణికులు మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డులో చెత్త కాలుతున్న మంటలను అదుపులోకి తీసుకొని వాయు కాలుష్యం లేకుండా చూడాల్సిన అధికారులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామని చేతులు దులిపేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి.దీంతో డంపింగ్ యార్డ్ చుట్టుపక్కల గల తండా యార్డు పక్కనుంచి రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు వెలువడుతున్న దుర్వాసన పొగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు.ఈ కాలుష్యం వల్ల పరిసరాల్లో నివసిస్తున్న ప్రజలకు రోగాలు వచ్చి ఇబ్బందులు ఎదురై ప్రాణ నష్టం జరిగితే ఎవరు బాద్యులని ఓ వైపు వర్షా కాలం సీజనలు వ్యాధులు ప్రభలుతుంటే మరోవైపు యార్డ్ ముప్పు త్రివ రూపం దాల్చింది.. సంబంధిత అధికారులు పరిస్థితి అధ్యయనం చేసి పరిసర గ్రామాల ప్రజల ఇక్కట్లు తొలగించాలని స్థానికులు పరిసర గ్రామ ప్రజలు పడుతున్న అవస్తలు గమనించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# కామారెడ్డి పట్టణ కేంద్రంలో సుడిగాలి పర్యటన చేసిన షబ్బీర్ అలీ కుమారుడు ఇలియాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (అఖండ భూమి): ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కుమారుడు కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ అసెంబ్లీ నియోజకవర్గం కామారెడ్డి పట్టణంలో ఆదివారం జిల్లా కేంద్రం లో సుడిగాలి పర్యటన చేశారు.శని వారం నాడు అర్ధరాత్రి వరకు కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీల్లోని డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాస్ రావు మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పర్యటిస్తూ గణేష్ మండపాలను సందర్శించారు. గణేష్ మండపాలను సందర్శించాలంటూ పెద్ద ఎత్తున యువత వచ్చి కోరడంతో సానుకూలంగా స్పందించిన గల్లీ గల్లీకి వెళ్లి స్థానిక యువతతో పాటు వివిధ సంఘాలు, వ్యాపార సంఘాల ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడికి పూజలు నిర్వహించారు.స్థానిక యువత తో కలిసి స్టేషన్ రోడ్. రైల్వే స్టేషన్. సిరిసిల్ల రోడ్. గంజి రోడ్. సుభాష్ రోడ్. హరిజనవాడ. ముధం గల్లి. ఏరియాలో పర్యటించారు. ఆయా బస్తీలు, కాలనీల్లోని గల్లీగల్లీకి తిరుగుతూ గణేష్ మండపాల వద్దకు వెళ్లి గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువత వెంటరాగా వారితో కలిసి కలియ తిరిగారు. మధ్యాహ్నం తర్వాత. ప్రారంభమైన గణేష్ మండపాల సందర్శన రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. దాదాపు 50 కు పైగా గణేష్ మండపాలను సందర్శించారు. ఒకవైపు గణనాథులను దర్శించుకుంటూనే మరోవైపు యువతతో కలిసి సెల్ఫీలు దిగుతూ.. ముందుకు సాగారుఈ సందర్భంగా కామారెడ్డి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుడి నీ. కోరుకున్నానన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పి రెహమాన్






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 19 (అఖండ భూమి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ మస్జిద్ నందు ఏ.ఎస్.జె కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ దైవ ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసలం జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం డి.ఎస్.పి రెహమాన్,సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి,బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షుడు కరీం పాషా,పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షుడు అక్బర్,చుంచుపల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు గోరే బాబు, భద్రాచలం పట్టణ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అలీమ్,అన్వర్,ఏ ఎస్ జె కమిటీ సభ్యులు గౌస్,రజాక్,అమీర్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు కాపాడాల్సిన బాధ్యత కస్టోడియన్ గా ఉన్న కళాశాల ప్రిన్సిపాల్ దే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 (అఖండ భూమి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల లో ప్రైవేటు విద్యా సంస్థ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టారని. దీనికి నిరసనగా కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ ముందు విద్యార్థి సంఘాల నాయకులు కూర్చొని గురువారం నిరసన తెలుపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కాలేజీ భూములకు కస్టోడియన్గా ఉన్న ప్రిన్సిపాల్ దీనిపై వెంటనే స్పందించాలని అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న సరస్వతి శిశు మందిర్ పాఠశాల యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఎంతోమంది రైతులు చెమటోడ్చి పండించిన పంటలో నుండి విరాళాలు సేకరించి తమ పిల్లల విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు తరాల బంగారు భవితను, పేద బడుగు బలహీన వర్గాల కు ఉన్నత విద్యను అందించడం కోసం ఈ భూముల్ని కొన్నారు ఈ భూముల లో కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దే ఆలోచనతో చేసిన శ్రమ ఈ కళాశాల భూములు ఈరోజు అన్యాక్రాంతం దిశగా వెళ్తున్నాయని కావున కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వీటి జోలికి ఎవరు వచ్చినా తదుపరి చర్యలకు బాధ్యులవుతారన్నారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ వెంటనే స్పందించాలని లేనియెడల విద్యార్థి సంఘాల అగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అదేవిధంగా భవిష్యత్తు పోరాటాలకు సైతం విద్యార్థి సంఘాలు సిద్ధంగా ఉన్నాయని వాటి పర్యావసానాలు అన్నింటికీ పూర్తి బాధ్యత కస్టోడియన్ గా ఉన్న కళాశాల ప్రిన్సిపాల్ దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్?

# సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు మెడికల్ క్యాంప్







### కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ ఆధ్వర్యంలో నిర్వహణ

బెల్లంపల్లి సెప్టెంబర్ 19(అఖండ భూమి): గురువారం రోజున బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలోని 12వవార్డ్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత శ్రీధర్ గార్ల సూచనల మేరకు 12వ వార్డు కౌన్సిలర్ నెల్లి శ్రీలత రమేష్ ఆధ్వర్యంలో వార్డులోని పాత ఎంపీడీఓ ఆఫీస్ లో సీజనల్ వ్యాధులు ఎవరికీ రాకుండా ముందు జాగ్రత్తగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.వార్డులోని ప్రజలకు సీజనల్ వ్యాధులలో వ్యాధి నిర్ధారణ అయ్యినవారికి మందులు,మాత్రలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా.రామకృష్ణ,డా.శిరీష,ఫార్మసీస్ట్ సంతోష్,సరిత,ఏఎన్ఎం విమల,ఆశ వర్కర్ సునీత,ఆర్పీ సంగీత,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 20 09 2024

# 'తిరుపతి లడ్డూ కోసం జంతు నూనె వాడారు ' సీఎం చంద్రబాబు




కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని భక్తులు ఎంత మంత్రముగ్ధులు అవుతారో.. శ్రీవారి ప్రసాదం లడ్డూను స్వీకరించి అంతే అనుభూతిని పొందుతారు. అంతటి విశిష్టత ఉన్న లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న సమాచారం భక్తులను తీవ్ర కలవరానికి గురిచేస్తోంది.గత ప్రభుత్వం తిరుమల లడ్డూను అపవిత్రం చేసిందంటూ సంచలన కామెంట్స్ చేశారు ఏపీ సీఎం చంద్రబాబు . లడ్డూ తయారీకి నాసిరకమైన సరుకులు వాడారన్నారు. నెయ్యికి బదులు యానిమల్ ఫ్యాట్‌ను వాడినట్టు తెలిసిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్వచ్ఛమైన నెయ్యిని తెప్పించి.. లడ్డూ ప్రసాదం కోసం వాడుతున్నట్లు చెప్పారు.గతంలో సరఫరా అయిన నెయ్యిలో నాణ్యత లేదని తేల్చింది సురేందర్ రెడ్డి కమిటీ. నాణ్యతలేని నెయ్యి వల్లే లడ్డూలపై భక్తులు ఫిర్యాదు చేసినట్టు తెలిపింది. నాణ్యతలేని నెయ్యిని సరఫరా చేసినవారిని బ్లాక్ లిక్ లిస్ట్‌లో పెట్టింది. లడ్డూ ప్రసాదంలో నాణ్యత పెంచేందుకు కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన నందిని నెయ్యి కొనుగోలుకు టీటీడీ ఒప్పందం చేసుకుంది. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ గతంలో 20 ఏళ్ల పాటు టీటీడీకి నెయ్యిని సరఫరా చేసింది.నిత్యం తిరుమలలో భక్తులకు దాదాపు మూడున్నర లక్షల లడ్డూలను ప్రసాదంగా జారీ చేస్తుంది టీటీడీ. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నామంది. అన్న ప్రసాదాల తయారీలోనూ నాణ్యమైన నెయ్యిని వినియోగిస్తామని ప్రకటించింది.అయితే గతంలో జంతువుల కొవ్వును లడ్డూ తయారీకి వినియోగించారన్న ఆరోపణలు భక్తుల బుర్రను గిర్రున తిప్పుతున్నాయి. స్వామివారి ప్రసాదంలో యానిమల్ ఫాట్ కలవడం చిన్నవిషయం కాదంటున్నారు భక్తులు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి.. బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ఇక వరదల నేపథ్యంలో 350 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చిందని.. ఇదొక చరిత్ర అన్నారు చంద్రబాబు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి ఒప్పుకుంటే.. ఎన్డీఏ ఎమ్మెల్యేలు అందరం ఒక నెల జీతం సీఎం రిలీఫ్ ఫండ్ కు ఇద్దామని కోరారు సీఎం చంద్రబాబు. ప్రపంచం అంతా స్పందించిదని.. మనం కూడా కూడా స్పందిస్తే హుందాగా ఉంటుందన్నారు సీఎం.

## బాబోయ్ పులి.. బెంగళూరులో చిరుత సంచారం కలకలం భయం గుప్పిట్లో సిటీ వాసులు



కర్ణాటకలోని బెంగళూరులో చిరుత పులి సంచారం మరోసారి కలకలం రేపుతోంది. తుమకూరు రోడ్..హొసూర్ రోడ్ మధ్య ఫేజ్ 1 టోల్ ప్లాజ్ ఉంది. ఆ టోల్ ప్లాజా దగ్గరలో రోడ్డు దాటుతూ చిరుత కనిపించడం స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తోంది. దీనికి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. చిరుతపులి కాంపౌండ్ ప్రక్కన దగ్గర నడుస్తూ కనిపించింది. కాని ఆ తరువాత ఎక్కడికి వెళ్లిందో తెలియలేదు.మంగళవారం ఉదయం తెల్లవారుజామున 3.00 గంటలకు చిరుతపులి టోల్‌ప్లాజా సమీపంలోని ఫ్లైఓవర్‌ను దాటుతున్నట్లు టోల్ ప్లాజా అధికారులు గుర్తించారు. పనక్ ఇండియా కంపెనీ ప్రాంతం నుండి నెట్టూర్ టెక్నికల్ ట్రైనింగ్ ఫౌండేషన్ (ఎన్ టీటీ ఎఫ్ ) వైపు చిరుత పులి వెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మందుబాబులు ఎగిరి గంతేసే వార్త రూ.99కే నాణ్యమైన మద్యం



ఏపీ కేబినెట్ భేటీ ముగిసింది. సచివాలయం వేదికగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో కొత్త లిక్కర్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. సరసమైన ధరకే నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో ఉంచాలని మంత్రిమండలి నిర్ణయించింది. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలానే ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నారు. నూతన మద్యం పాలసీలో రూ99కే 180%మీ% క్వాలిటీ లిక్కర్ ఇస్తున్నట్లు మంత్రి పార్ధసారధి తెలిపారు. అన్ని ప్రముఖ బ్రాండ్లు అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. కొత్త మద్యం షాపులకు దరఖాస్తు రుసుము రూ 2లక్షలు అని వెల్లడించారు. లాటరీ పద్ధతిలో కొత్త మద్యం షాపులకు లైసెన్స్‌లు ఇస్తామన్నారు. మద్యం షాపుల పనివేళలు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. కల్లు గీత కులాలకు మద్యం షాపుల లైసెన్సుల్లో 10 శాతం రిజర్వేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.వాలంటీర్ వ్యవస్థపై సుధీర్ఘమైన చర్చ%ొ వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై కేబినెట్ భేటీలో సుధీర్ఘ చర్చ జరిగింది. 2023 ఆగస్టులోనే వాలంటీర్ల కాలపరిమితి ముగిసిందని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఏడాది క్రితమే వాలంటీర్లను జగన్ తొలగించారని.. 2023లో వాలంటీర్ల పదవీకాలం ముగిసినా రెన్యువల్ చేయలేదని మంత్రులు ముఖ్యమంత్రికి నివేదించారు. దీంతో వాలంటీర్ల పునరుద్ధరణపై మరింత సమాచారం తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## 2024 పాలసీ తీసుకొచ్చిన తెలంగాణ సర్కార్ వారందరికీ రిలీఫ్



సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఊతం ఇచ్చేందుకు కొత్త పాలసీని రూపొందించింది తెలంగాణ ప్రభుత్వం. మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువ ప్రయోజనం చేకూరేలా పాలసీ విధివిధానాల్ని రూపొందించింది. శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో -2024 పాలసీని ఆవిష్కరించారు సీఎం రేవంత్ రెడ్డి. పరిశ్రమలకోసం -2024 పాలసీని తీసుకొచ్చింది తెలంగాణ ప్రభుత్వం. సూక్ష్మ, చిన్న , మధ్యతరహా పరిశ్రమలు నిలదొక్కుకునేలా ఈ పాలసీని రూపొందించింది. ఇప్పటిదాకా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎదురవుతున్న ఇబ్బందులపై అధ్యయనం చేసిన పరిశ్రమల శాఖ 6 అంశాలలో ప్రధానంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించింది. ల్యాండ్, ఫైనాన్స్, రా మెటీరియల్, మానవవనరులు, టెక్నాలజీ, మార్కెటింగ్ విషయాల్లో లు ఇబ్బందులు పడుతున్నాయి. కొత్త పాలసీతో ఈ సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వీటితో పాటు మరో 40 విధానపరమైన నిర్ణయాలతో పరిశ్రమలకు తోడ్పాటునివ్వనుంది. ట్వంటీ ట్వంటీఫోర్ పాలసీలో ఎస్సీ, ఎస్టీలకు మూలధనాన్ని 50 లక్షల నుంచి కోటి రూపాయలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. మహిళా పారిశ్రామికవేత్తలకు ఈ పాలసీ ద్వారా ఇచ్చే సబ్సిడీని 20 శాతం పెంచారు. ఈ పాలసీ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి ని ప్రభుత్వమే ఇస్తుంది. అవసరమైన పెట్టుబడిని సబ్సిడీ ద్వారా ప్రభుత్వమే సమకూరుస్తుంది. ముడిసరుకును సులువుగా సమకూర్చుకునేలా నిబంధనలు సడలించనుంది. ఐటిఐలు, స్కిల్ యూనివర్సిటీ ద్వారా లకు మానవ వనరులు సమకూరుస్తారు.రాష్ట్ర ల పాత్ర కీలకంగా మారిందన్నారు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క. గత ప్రభుత్వం లకు ఆర్భాటంగా రాయితీలు ప్రకటించినా నిధులు కేటాయించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. లకు కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరమన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. పదేళ్ళలో గత ప్రభుత్వం లను విస్మరించిందని .. తమ ప్రభుత్వం వచ్చాక కొత్త పాలసీ తీసుకొచ్చామన్నారు. చిన్న పరిశ్రమలు వృద్ధి చెంది పెద్ద పరిశ్రమలు గా మారడానికి ఈ పాలసీ ఉపయోగపడుతుందన్నారు.లకు ఇచ్చే సబ్సిడీ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అలసత్వం వహించిందనే విమర్శలు ఉన్నాయి.. మరి కాంగ్రెస్ ప్రభుత్వమైనా నిధులు కేటాయించి చిన్న పరిశ్రమలకు ఊతమిస్తుందో లేకపోతే పాలసీ కాగితాలకే పరిమితమవుతుందో చూడాలి మరి.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం.. రూ. 99 కే నాణ్యమైన మద్యం



అ వ ం రా వ తి లో ని సచివాలయం వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో నూతన మద్యం పాలసీ, వాలంటీర్ వ్యవస్థపై సుదీర్ఘ చర్చ జరిగింది.అలాగే మరికొన్ని అంశాలపై కూడా మంత్రులతో సీఎం చర్చించారు. చివరకు ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇందులో కొత్తం మద్యం పాలసీకి ఆమోదం తెలిపింది. అలాగే నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచాలని, సగటున మద్యం ధర రూ.99 గా(క్వాటర్) ఉండాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ మద్యం దుకాణాలకు అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ. వంద లోపు నాణ్యమైన మద్యం అందుబాటులోకి రావడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.అలాగే భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని నిర్ణయించారు. కౌలు రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకోగా.. వాలంటీర్ వ్యవస్థపై సూదీర్ఘంగా చర్చ, బీసీలకు 33 శాతం రిజర్వేషన్‌పై కూడా చర్చించిన కేబినెట్.. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## 58 ఏళ్లు.. 13 ఎన్నికలు..
## హర్యానాలో స్వతంత్ర అభ్యర్థులు కింగ్‌మేకర్‌లుగా ఎలా మారుతున్నారు..?



హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రచారం ఊపందుకుంది. రాష్ట్రంలోని 90 అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 1031 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అందులో 462 మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ మధ్య హోరాహోరీ పోరుగా భావిస్తున్నప్పటికీ స్వతంత్ర అభ్యర్థుల ప్రవేశంతో పలు స్థానాల్లో ఆసక్తికర పోటీ నెలకొంది. రాష్ట్రంలో నాలుగు స్థానాల్లో స్వతంత్రులు ఆధిపత్యం చెలాయిస్తున్నారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్రులు ఎలాంటి రాజకీయ విజయం సాధిస్తారో చూడాలి.హర్యానా పంజాబ్ నుండి ప్రత్యేక రాష్ట్రంగా అవతరించినప్పటి నుండి 58 సంవత్సరాల రాజకీయ చరిత్రలో, స్వతంత్రులు అనేక సందర్భాలలో కింగ్‌మేకర్‌ల పాత్రను పోషించారు. 1967 నుంచి 2019 వరకు మొత్తం 13 అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా, ప్రతిసారీ స్వతంత్రులు తమ ఉనికిని నమోదు చేసుకున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో 117 మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. అంటే ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఈ సారి కూడా స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో పలువురు సీనియర్ నేతలకు సీట్లు దక్కకపోవడానికి ఇదే కారణం.హర్యానాలో 1967 నుండి 2019 వరకు 13 సార్లు ఎన్నికలు జరిగాయి. ప్రతి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థుల తమ సత్తా చాటారు. 1967 అసెంబ్లీ ఎన్నికల్లో 16 మంది ఎమ్మెల్యేలు స్వతంత్రులుగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1968లో 6 మంది ఎమ్మెల్యేలు, 1972లో 11 మంది ఎమ్మెల్యేలు, 1977లో 7 మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు గెలిచారు. ఆ విధంగా, 1972 వరకు ఏ మహిళా స్వతంత్ర ఎమ్మెల్యే ఎన్నిక కాలేదు. కానీ 1982లో మొదటిసారిగా శారదా రాణి బల్లాబ్‌గఢ్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. గతంలో కాంగ్రెస్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, 1982లో కాంగ్రెస్ ఆమెకు టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు.1982 అసెంబ్లీ ఎన్నికల్లో 16 మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. దీని తర్వాత 1987లో 7 మంది ఎమ్మెల్యేలు, 1991లో 5 మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు గెలిచారు. 1996లో 10 మంది స్వతంత్రులు ఎమ్మెల్యేలు అయ్యారు. ఈ విధంగా 2000 సంవత్సరంలో 11 మంది ఎమ్మెల్యేలు, 2005లో 10 మంది ఎమ్మెల్యేలు, 2009లో 7 మంది ఎమ్మెల్సీలు, 2014లో 5 మంది ఎమ్మెల్సీలు, 2019లో 7 మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు ఎన్నికై అసెంబ్లీకి చేరుకున్నారు. ఇప్పటివరకు, హర్యానాలో మొత్తం 117 మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. అయితే వారు కూడా చాలా సందర్భాలలో కీలక పాత్రలు పోషించారు.హర్యానా రాజకీయాల్లో చాలా సార్లు స్వతంత్రుల సహాయంతో ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. 2009లో ఏడుగురు స్వతంత్ర ఎమ్మెల్యేల సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. అంతకుముందు 1982లో భజన్ లాల్ కూడా స్వతంత్ర ఎమ్మెల్యేల బలంతో అధికారంలోకి వచ్చారు. 1982లో స్వతంత్రులుగా గెలిచిన 16 మంది ఎమ్మెల్యేలలో భజన్‌లాల్ తన మంత్రివర్గంలో ఐదుగురు స్వతంత్రులను మంత్రులను చేశారు. అలాగే, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా 7 మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు గెలుపొందగా, వారిలో 6 మంది బీజేపీకి మద్దతు పలికారు. ఆ తర్వాతే బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అటువంటి పరిస్థితిలో, రాణియా నుండి స్వతంత్ర ఎమ్మెల్యేగా ఎన్నికైన రంజిత్ సింగ్‌ను బీజేపీ కేబినెట్ మంత్రిగా చేసింది.హర్యానా ఏర్పడిన తర్వాత 1967, 1987లో 16-16 మంది స్వతంత్ర ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. 2014, 1991లో అత్యల్ప సంఖ్యలో స్వతంత్రులు 5-5 గెలుపొందారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇండిపెండెంట్లుగా అసెంబ్లీకి చేరిన వారిలో రెబల్ నేతలను మాత్రమే చేర్చుకోవడం, ఎవరికి టిక్కెట్లు దక్కకపోవడమో, లేక అభ్యర్థులుగా నిలవకపోవడమో జరిగితే స్వతంత్రులుగా పోటీ చేయడం విశేషం. 2019 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెబల్స్ బీజేపీ, కాంగ్రెస్‌లకు చుక్కలు చూపించారు. బీజేపీ కేవలం 40 సీట్లు మాత్రమే పొందగలిగింది. అందుకే బలవంతంగా స్వతంత్రులను ప్రభుత్వంలో చేర్చుకుంది.ఈసారి కూడా పలువురు స్వతంత్ర ఎమ్మెల్యేలు పోటీలో ఉన్నారు. టికెట్ రాకపోవడంతో అనిల్ విజ్ రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సొంత పార్టీ అభ్యర్థులను ఓడించారు. అనిల్ విజ్ 1996, 2000 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. అదేవిధంగా, భీమ్‌సేన్ మెహతా ఇంద్రి నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాలుగు సార్లు ఎన్నికల్లో పోటీ చేశారు. 1996, 2000లో కేబినెట్ మంత్రిగా కూడా పనిచేశారు. స్వతంత్రులు కూడా పార్టీల మధ్య సమీకరణాలను సృష్టించారు. 2009లో భూపేంద్ర సింగ్ హుడా ప్రభుత్వంలో స్వతంత్రులకు మంత్రి పదవులు లభించాయి. హుడా గోపాల్ కందాకు హోం శాఖ సహాయ మంత్రి హోదా కూడా ఇచ్చారు. అలాగే ఓంప్రకాష్ జైన్, సుఖ్‌బీర్ కటారియా, పండిట్ శివ చరణ్‌లకు కూడా మంత్రి పదవులు దక్కాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల నుంచి పలువురు స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలవడంతో వీరి ఎంట్రీ పోటీని ఆసక్తికరంగా మార్చింది.

## అనుకున్నట్లుగానే ముఖ్యమంత్రి తనయుడికి పదవి..



తమిళనాడు రాజకీయాలది దేశంలోని ప్రత్యేక స్థానం.. ఇక్కడ ఉన్నంత ఇంట్రెస్టింగ్ పాలిటిక్స్ అరుదుగానే చూడగలం. ఇపుడు తాజా పరిణామం తమిళనాట ఆసక్తికరంగా మారింది. గతంలో కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉండగానే ఆయన చిన్న కుమారుడు ఎం.కే స్టాలిన్ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత స్టాలిన్ సీఎం అయ్యాక ఆయన కుమారుడు , నటుడు ఉదయనిధి స్టాలిన్ కూడా అదే తరహాలో పార్టీలో కీలకంగా మారారు. ఒకప్పుడు స్టాలిన్ ఏ ఫార్ములాతో రాజకీయాల్లో సక్సెస్ అయ్యారో.. ఇపుడు ఉదయనిధి స్టాలిన్ కూడా తండ్రినే ఫాలో అవుతున్నారు. మంత్రిగా, పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఉదయనిధి స్టాలిన్ డిప్యూటీ సీఎం కాబోతున్నట్లు సమాచారం. ఉన్నట్లుండి తీసుకున్న నిర్ణయం కాదు ఇది.. అయినా ఇది వ్యూహమా..? లేక అనివార్యమా అన్నది చర్చనీయాంశంగా మారిందితమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎం కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడు తన అనంతరం వారసుడు ఎవరు అన్నదీ పెద్ద ఎత్తున చర్చ నడిచింది. చర్చ అనడం కన్నా అదో పెద్ద వివాదం అని చెప్పొచ్చు. అప్పటికే డీఎంకె యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్న స్టాలిన్ తన వారసుడు అంటూ కరుణానిధి స్వయంగా ప్రకటించారు పెద్ద కుమారుడైన అళగిరి కరుణానిధి వారసత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే వారసుడిగా తన అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వ్యూహాత్మకంగా 2009 లోక్ సభ ఎన్నికల అనంతరం డిప్యూటీ సీఎంగా స్టాలిన్‌ను ఎంపిక చేశారు. ఆ సమయంలో కరుణానిధి ఆరోగ్యం కూడా పూర్తిగా సహకరించకపోవడం అటు పార్టీ ఇటు ప్రభుత్వం రెండు విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటాడన్న వ్యూహంతో ఆరోజు కరుణానిధి ఆ నిర్ణయం తీసుకున్నారు. కరుణానిధి మరణానంతరం స్టాలిన్‌కు పార్టీ పగ్గాలు చేజిక్కించుకునేందుకు సీఎం అయ్యేందుకు ఆరోజు కరుణానిధి నిర్ణయం ఎంతగానో దోహదపడింది.ప్రస్తుతం ఎంకే స్టాలిన్ కూడా అదే ఆలోచనతో తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ కు వారసత్వం దక్కాలన్న వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రివర్గంలో చోటు కల్పించిన స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ ను డిప్యూటీ సీఎం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర యువజన సంక్షేమ క్రీడాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న స్టాలిన్ ఆరోగ్యపరంగా కూడా చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించాలంటే మంత్రిగా కంటే ఉపముఖ్యమంత్రిగా ఉండడం మంచిదన్న ఆలోచనతో స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.అలాగే 2026 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కూడా డీఎంకేకు ప్రతిష్టాత్మకం కానున్నాయి. తమిళనాడులో డీఎంకే ఏఐడిఎంకె ప్రధాన పార్టీలుగా ఉండగా, వచ్చే ఎన్నికల్లో ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన పార్టీ కూడా బరిలో ఉండబోతోంది. దీంతో పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే స్టాలిన్ తోపాటు తన అనుకున్న ముఖ్యమైన వారు పార్టీ బాధ్యతలను షేర్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకోసమే వీలైనంత త్వరగా డిప్యూటీ సీఎం చేయడం, ఇటు పార్టీకి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు సులువుగా ఉంటుందని స్టాలిన్ ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీఎంకే వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు గతంలో తండ్రి కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే డిప్యూటీ సీఎం అయ్యాక పార్టీలో స్టాలిన్ మంచి పట్టు సాధించగలిగారు. ఇప్పుడు తన కుమారుడు ఉదయినిధి స్టాలిన్ కు కూడా అదే ఫార్ములా ఉపయోగపడుతుందని గట్టిగా భావిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. నేడో రేపో ఈ ప్రకటన అధికారికంగా రానుంది. మరోవైపు సీఎం స్టాలిన్ తాజాగా అమెరికా పర్యటన తర్వాత హడావిడిగా తీసుకున్న నిర్ణయంగా తెలుస్తోంది. స్టాలన్ ఆరోగ్యం కూడా సహకరించడం లేదన్న వార్తలు వస్తున్నాయి. దీంతో ఉదయనిధి స్టాలిన్ ను పార్టీలో స్ట్రాంగ్ చేయాలన్న వ్యూహమూ ఉంది. స్టాలిన్ ఆరోగ్యం సరిగా లేని కారణంగా నిర్ణయం అనివార్యంగానూ చెబుతున్నారు.

# పాలరాతి బొమ్మే అంటే నమ్మేలా నెరజాన..!



మోడ్రెన్ లైట్ యాష్ కలర్ డ్రెస్ లో పరువాలన్నీ కనిపించేలా దిశా అందాల విందు ఫాలోవర్స్ కు కిక్ ఎక్కిస్తున్నాయి. సినిమాలు మాత్రమే హీరోయిన్ గా క్రేజ్ సంపాదించొచ్చు అనేది ఒకప్పటి మాట అసలు సినిమాలు ఛాన్సులు రాకపోయినా సరే సోషల్ మీడియా తో సత్తా చాటొచ్చు అని ఇప్పుడు చెప్పాల్సి వస్తుంది. కొందరు హీరోయిన్స్ కేవలం ఈ సోషల్ మీడియా వల్లే తమ ఇమేజ్ ని డబుల్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఇన్ స్టాగ్రాం లో ఫోటో షూట్స్ తో ప్రేక్షకులకు పిచ్చెక్కిస్తూ సూపర్ పాపులర్ అవుతున్నారు. అలాంటి భామల లిస్ట్ ఒకటి తీస్తే అందులో మొదటి పేరు అందాల భామ దిశా పటాని ఉంటుంది. కాల్విన్ క్లెయిన్ లో దుస్తులకు బ్రాండ్ అంబాసిడర్ అయిన అమ్మడు ఆ బ్రాండ్ ప్రమోషన్స్ ఏమో కానీ దిశాకు మాత్రం అదిరిపోయే రేంజ్ లో క్రేజ్ వచ్చింది. రోజుకొక ఫోటో షూట్ తో అప్పట్లో అమ్మడు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో దిశా పటాని ఫోటో కనిపిస్తే చాలు లక్షల కొద్దీ లైకులు వచ్చేస్తున్నాయి. దిశా పటాని ఏం చేసినా అదో సెన్సేషన్ అనిపించేలా ఆమె ఫోటో షూట్స్ ఉన్నాయి. తనపై ఫాలోవర్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం నిరాశపరచని ఈ ముద్దుగుమ్మ లేటెస్ట్ గా మరోసారి రెచ్చిపోయింది. మోడ్రెన్ లైట్ యాష్ కలర్ డ్రెస్ లో పరువాలన్నీ కనిపించేలా దిశా అందాల విందు ఫాలోవర్స్ కు కిక్ ఎక్కిస్తున్నాయి. ఒక్కసారి చూసి చూపు తిప్పుకోలేనంత అందం ఆమెది అందుకే దిశా ఫోటోలకు సోషల్ మీడియాలో అంత డిమాండ్ ఏర్పడుతుంది. దిశా కొత్త ఫోటోలు చూసి ఈ అమ్మడు పాలరాతి బొమ్మే అంటూ క్రేజీ కామెంట్స్ పెట్టేస్తున్నారు ఆడియన్స్. ఇక దిశా సినిమాల విషయానికి వస్తే ఈమధ్యనే కల్కి 2898 సినిమాలో తళుక్కున మెరిసింది అమ్మడు. సినిమాలో ఆమె సాంగ్ కొంతమందికి అంతగా ఎక్కకపోయినా కల్కిలో అమ్మడిని చూసి దిశా ఫ్యాన్స్ మాత్రం ఖుషి అయ్యారు. లోఫర్ తో తెలుగు ఎంట్రీ ఇచ్చి ఆ సినిమా ఫ్లాప్ అవ్వగానే మళ్లీ ఇటు వైపు తొంగి చూడని దిశా పటాని మళ్లీ ఈ మెరుపులు చూసి ఎవరైనా ఛాన్స్ ఇస్తే మాత్రం ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో టాలీవుడ్లో కూడా తన ఫాం కొన సాగిం చేస్తుందని చెప్పొచ్చు.

# భారతదేశంలో అతి పెద్ద బ్యాంక్ స్కామ్‌పై సినిమా



హరి దేవ్ కౌశల్ యాధృ చ్ఛికంగా సినీ నటులు రాహుల్ దేవ్, ముకుల్ దేవ్‌లకు తండ్రి. సుప్రోతిమ్ సేన్‌గుప్తా - కునాల్ అనెజాతో పాటు హన్సల్ మెహతా స్కామ్ రచయిత ఒమెర్టా ఇప్పుడు ఎస్బీఐ స్కామ్ స్క్రిప్ట్ పనుల్లో ఉన్నారు. భారతదేశంలో సంచలనం సృష్టించిన పలు భారీ కుంభకోణాలపై ఇప్పటికే సినిమాలు వచ్చి బ్లాక్ బస్టర్లు సాధించాయి. ఇప్పుడు ప్రఖ్యాత బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఎలిప్సిస్ ఎంటర్‌టైన్‌మెంట్ భారతదేశంలోనే అతిపెద్ద బ్యాంక్ స్కామ్‌పై సినిమా ప్రకటించింది. హిందీ మీడియా వివరాల ప్రకారం.. ఈ చిత్రం 1971లో జరిగిన ఎస్బీఐ కుంభకోణం ఆధారంగా రూపొందుతోంది. ఢిల్లీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో డబుల్ ఏజెంట్ రుస్తోమ్ నగర్‌వాలా భారీ మొత్తంలో డబ్బు దుర్వినియోగానికి పాల్పడటం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసులో అసలేం జరిగింది? అన్నదానిని ఆసక్తికరంగా పెద్ద తెరపై చూపించబోతున్నారు. దో ఔర్ దో ప్యార్, శర్మజీ కి బేటీ చిత్రాలతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న తరువాత ఎలిప్సిస్ ఎంటర్‌టైన్‌మెంట్ స్కామ్ నేపథ్యంలోని సినిమాని ప్రారంభించింది. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రం భారతదేశ బ్యాంకింగ్ చరిత్రలో అత్యంత సంచలనాత్మక స్కామ్‌లలో ఒకదానిని హృద్యంగా వివరణాత్మకంగా తెరపై ఆవిష్కరిస్తుంది. అప్పటి చాణక్య పురి హరి దేవ్ కౌశల్ నేతృత్వంలోని ఢిల్లీ పోలీసు అధికారుల బృందం ఈ కేసుపై దర్యాప్తు చేసింది. హరి దేవ్ పోలీసాఫీసర్.. అతడు తన పనిలో అసాధారణంగా ఉండటమే కాకుండా దయార్ధ్ర హృదయం కలిగిన అధికారిగా కూడా పేరు తెచ్చుకున్నారు. ఆయనను పండిట్‌జీ అని ఆప్యాయంగా సంబోధించేవారు. ఆయన 91వ ఏట మరణించినప్పుడు కెరీర్ లో నిజాల్ని నిర్భయంగా నిగ్గు తేల్చిన ప్రతిభావంతుడైన అధికారిగా పోలీసు బుక్ చరిత్రలో నిలిచారు. హరి దేవ్ కౌశల్ యాధృచ్ఛికంగా సినీ నటులు రాహుల్ దేవ్, ముకుల్ దేవ్‌లకు తండ్రి. సుప్రోతిమ్ సేన్‌గుప్తా - కునాల్ అనెజాతో పాటు హన్సల్ మెహతా స్కామ్ రచయిత ఒమెర్టా ఇప్పుడు ఎస్బీఐ స్కామ్ స్క్రిప్ట్ పనుల్లో ఉన్నారు. ప్రాథమిక, ద్వితీయ ఆధారాలు, మూలాలతో అధికారుల బృందం ఈ కేసును విస్తృతంగా పరిశోధించిందని కూడా వారు తెలిపారు. ఎలిప్సిస్ సంస్థ ఇప్పటికే కథానాయకుడైన హరి దేవ్ కౌశల్ పాత్ర కోసం ఎంపిక ప్రక్రియలో ఉంది. ఈ కేసుకు కీలకమైన అనేక పాత్రలకు డెప్త్ ను, ప్రామాణికతను తీసుకువచ్చే తారాగణాన్ని ఎంపిక చేయనున్నారు. ఈ సినిమా గురించి ఎలిప్సిస్ భాగస్వామి తనూజ్ గార్గ్ మాట్లాడుతూ–"గూఢచర్య శైలికి పెద్ద అభిమానిగా ఈ కేసు గురించి చదవడానికి నేను ఆసక్తిగా ఉన్నాను. ఈ కేసు ఇప్పటికీ రహస్యంగానే ఉంది. ప్రాథమిక అనుమానితుడు సహా దర్యాప్తుతో సంబంధం ఉన్న అనేక మంది వ్యక్తులు సంఘటన జరిగిన నెలల్లోనే మరణించారు. మా తారాగణాన్ని లాక్ చేసి త్వరలో షూటింగ్‌కి వెళ్లడానికి మేము వేచి ఉండలేము" అని అన్నారు. "1990లో నా మొదటి ఫోటోగ్రాఫిక్ అసైన్‌మెంట్‌లు రాహుల్ దేవ్, ముకుల్ దేవ్‌లతో జరిగాయి. వారు వ్యక్తిగత స్నేహితులు కూడా. వారి తండ్రి హరి దేవ్ జీతో వ్యక్తిగతంగా విస్తృతంగా సంభాషించే అదృష్టం నాకు లభించింది. ఆకట్టుకునే ఈ కథకు ఆయనే హీరో కావడం కవితాత్మకం.." అని అతుల్ కస్బేకర్ అన్నారు.

# సద్గురు భక్తురాలు సమంత కిల్లర్ లుక్



హనీ బన్ని తర్వాత కూడా మరోసారి రాజ్ అండ్ డీకేతో కలిసి పని చేసేందుకు సమంత సిద్ధమవుతోందని కూడా గుసగుసలు వినిపించాయి టాలీవుడ్ క్వీన్ సమంతలో ఇటీవలి ఆధ్యాత్మిక కోణాన్ని అందరూ గ్రహించారు. సద్గురు భోధనలు సహా చాలా విషయాలను సమంత సోషల్ మీడియాల్లో చర్చిస్తోంది. మరోవైపు సామ్ వరుస ఫోటోషూట్లు అగ్గి రాజేస్తున్నాయి. ఇలాంటి విలక్షణత సమంతకే సాధ్యమం. మయోసైటిస్ నుంచి చికిత్సతో కోలుకున్న సామ్ తదుపరి వరుస చిత్రాలతో బిజీ అవుతోంది. తొలిగా తన సొంత ప్రొడక్షన్ సినిమా బంగారం కోసం సన్నాహకాలు మొదలు పెట్టిన సమంత హిందీ చిత్రసీమలోను తనదైన ముద్ర వేయాలని తపిస్తోంది. అయితే సమంత నుంచి ఇంకా ఆ పెద్ద ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే, సమంత నటించిన సిటాడెల్- హనీ బన్ని వెబ్ సిరీస్ విడుదల కోసం అభిమానులు ఎంతో ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఫ్యామిలీమ్యాన్ 2 తర్వాత రాజ్ అండ్ డీకేతో సమంత బిగ్ డీల్ ఇది. హనీ బన్ని తర్వాత కూడా మరోసారి రాజ్ అండ్ డీకేతో కలిసి పని చేసేందుకు సమంత సిద్ధమవుతోందని కూడా గుసగుసలు వినిపించాయి. మరోవైపు సమంత వరుస ఫోటోషూట్లు అగ్గి రాజేస్తున్నాయి. తాజాగా సామ్ రకరకాల డిజైనర్ దుస్తుల్లో ఫోజులతో ఉన్న మాషప్ ని షేర్ చేయగా తనలోని విలక్షణత గురించి మరోసారి అభిమానుల్లో ముచ్చట సాగుతోంది. క్వీన్ సమంత అగ్గి రాజేస్తోందని ప్రశంసించిన అభిమానులు, ఇలాంటిది సామ్ కే చెల్లింది! అంటూ కితాబిచ్చేస్తున్నారు. తాజా డిజైనర్ లుక్ లు ఫ్యాన్స్ హృదయాలను దోచుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోషూట్లు అంతర్జాలంలో వైరల్ గా దూసుకెళుతున్నాయి. సమంత ప్రతి రూపం దోచేస్తోంది! అంటూ అందమైన క్యాప్షన్ ని కూడా దీనికి ఇచ్చారు. సమంత రూత్ ప్రభు ఇటీవల ఎల్లేకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగ చైతన్యతో విడాకులు, మైయోసిటిస్ నిర్ధారణ గురించి మాట్లాడారు. తాను ప్రస్తుతం ఉన్న స్థితికి చేరుకోవడానికి చాలా శ్రమించానని సమంత తెలిపారు. 2021లో సమంత–నాగ చైతన్య తమ ఐదవ వివాహ వార్షికోత్సవానికి కొన్ని రోజుల ముందు విడిపోతున్నట్లు ప్రకటించారు. అటుపై సమంత మైయోసిటిస్ అనే ఆటో-ఇమ్యూన్ కండిషన్‌తో కూడా ఉన్నట్లు నిర్ధారణ అయింది. అనంతరం సమంత తన కష్టాల గురించి గళం విప్పింది. నాగ్ అశ్విన్ నా క్యారెక్టర్ ని చంపేశాడు మన జీవితంలో కొన్ని విషయాలను మార్చుకోవాలని మనమంతా కోరుకుంటున్నాము. నేను పరిస్థితులను బట్టి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందా? అని నేను కొన్నిసార్లు ఆలోచిస్తాను. కానీ వెనక్కి తిరిగి చూస్తే.. నాకు అది వేరే మార్గం కాదు. నేను చివరిగా ఉన్నాను.. అని వ్యాఖ్యానించింది. మయోసైటిస్ కి చికిత్స పొందుతున్న సమంత ఇటీవల ఆధ్యాత్మికంగాను అందరి దృష్టిలో పడింది. సద్గురు ఫాలోవర్ గాను సమంత అందరికీ సుపరిచితమైంది. కంగారూ దేశంలో రామ్‌చరణ్‌కి అరుదైన గౌరవం నేను ను గతంలో కంటే బలంగా పాతుకుపోయినట్లు భావిస్తున్నాను. నేను ఇక్కడికి రావడానికి అగ్ని ప్రవేశం చేసాను... అని కూడా సమంత తాజా ఇంటరాక్షన్ లో వ్యాఖ్యానించడం ఆసక్తికరం. అలాగే సమంత సద్గురుపై తన ప్రేమను ఇలా కురిపించింది. భక్తురాలిగా పరిణామం... మనలో చాలామంది గురువు కోసం వెతుకుతారు. మీరు మీ జీవితాన్ని వెలిగించే సీరియస్‌నెస్, అవగాహన, కరుణతో ఒకరిని కనుగొన్నప్పుడు.. అది ఒక అరుదైన ప్రత్యేకత అని సమంత అన్నారు. జ్ఞానం కావాలంటే మీరు ప్రపంచంలో వెతకాలి. రోజువారీ విషయాలు మీపైకి విసిరివేస్తున్నందున.. ఇది సులభం అవుతుంది. మీరు ఆలోచిస్తున్నారు... ఇది సాధారణమని మీరు అనుకుంటున్నారు. ఇది సాధారణమైనది కాదు. మీరు దాని కోసం కష్టపడాలి. కేవలం తెలుసుకోవడం సరిపోదు. ఈ జ్ఞానం అమలు నిజంగా ముఖ్యమైనది.. అని సమంత ఇన్ స్టాలో మాట్లాడారు. గురు ఏసద్గురు ఏఇషా.ఫౌండేషన్ .. అంటూ తనలోని డివోషనల్ టర్న్ గురించి సమంత ప్రస్తావించారు.

# జీవితం ఎన్నటికీ సులువు కాదు



జీవితంలో స్వీయానుభవాలను తన అభిమానుల కోసం సోషల్ మీడియాల్లో షేర్ చేస్తూ లెజెండరీ అమితాబ్ బచ్చన్ గొప్ప స్ఫూర్తిని నింపుతున్నారు. జీవితంలో స్వీయానుభవాలను తన అభిమానుల కోసం సోషల్ మీడియాల్లో షేర్ చేస్తూ లెజెండరీ అమితాబ్ బచ్చన్ గొప్ప స్ఫూర్తిని నింపుతున్నారు. తీవ్రమైన అనారోగ్యం, తిరిగి చెల్లించలేనంత అప్పుతో లైఫ్ లో -దివాళా- అనే కఠోరమైన పరిణామాన్ని ఎదుర్కొని.. ఎంతో ఘోరమైన దశను చూసిన అమితాబ్ బచ్చన్ ఆ తర్వాత ఊహించని విధంగా కంబ్యాక్ అయిన తీరు అందరికీ ప్రేరణనిస్తుంది. ఆయన అనుభవాలు అన్నీ ఇన్నీ కావు. ఒక ట్వీట్ తో లేదా ఇన్ స్టా పోస్ట్ తో అతడిని డిఫైన్ చేయలేరు అభిమానులు. అందుకే ఇప్పుడు అభిషేక్ బచ్చన్ ఎపిసోడ్ తర్వాత అమితాబ్ చేసిన వ్యాఖ్య ఫ్యాన్స్ లో హాట్ టాపిక్ గా మారింది. పూర్తి వివరాల్లోకి వెలితే.. జీవితంలో కీలక దశ తర్వాత విడాకుల గురించి ప్రముఖ రచయిత చర్చకు అభిషేక్ బచ్చన్ -లైక్- కొట్టిన తర్వాత అమితాబ్ బచ్చన్ తాజా సోషల్ మీడియా పోస్ట్‌లో -లైఫ్ ఈజ్ నెవర్ ఈజీ- అని స్పందించారు. అమితాబ్ బచ్చన్ తన (గతంలో ట్విటర్) ఖాతాలో ఆసక్తికర వ్యాఖ్యలను షేర్ చేసారు. ¬జీవితం ఎన్నటికీ సులభం కాదు- అనే సంక్లిష్ట అనుభవం గురించి మాట్లాడారు. అమితాబ్ బ్లాక్ అండ్ వైట్ ఫోటోని షేర్ చేసి ఇలా రాసారు. - 5076 - కష్టమైన పనికి తిరిగి వెళ్ళు .. కఠినమైనది .. కానీ జీవితం ఎప్పుడూ సులభం కాదు..- అని రాసారు. అమితాబ్ బచ్చన్ కొడుకు అభిషేక్ బచ్చన్ సోషల్ మీడియాలో వచ్చిన ఓ విడాకుల పోస్ట్‌ను -లైక్- చేసినందుకు హెడ్ లైన్స్‌కి రాగా.. రెండు రోజుల తర్వాత అమితాబ్ ఈ పోస్ట్ ను రాసారు. అభిషేక్ లైక్ చేసిన పోస్ట్ వివరాల్లోకి వెళితే.. రచయిత్రి హీనా ఖండేల్వాల్ (ఇండియన్ ఎక్స్ ప్రెస్ జర్నలిస్ట్, కాలమిస్ట్) ఒక పోస్ట్ ని సోషల్ మీడియాల్లో రాసారు. -ప్రేమ లైట్ అయిపోయినప్పుడు... పెళ్లి చేసుకున్న జంటలు విడిపోతున్నారు. వారి నిర్ణయానికి కారణం ఏమిటి .. గ్రే విడాకులు ఎందుకు పెరుగుతున్నాయి?- అని ప్రశ్నించారు. పెరుగుతున్న విడాకుల కేసులపై కథనం గురించి క్యాప్షన్‌తో ఫోటోని షేర్ చేసారు. అభిషేక్ బచ్చన్ ఇటీవల సోషల్ మీడియాలో విడాకుల కష్టాలు, పెరుగుతున్న ట్రెండ్ గురించి చర్చలో భాగమయ్యాడు. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. తన భార్య ఐశ్వర్యరాయ్ బచ్చన్ అనంత్ అంబానీ పెళ్లిలో ఒంటరిగా కనిపించిన కొద్ది రోజులకే అభిషేక్ ఆన్‌లైన్ లో విడాకుల కష్టాలపై చర్చను లైక్ చేయడం సందేహానికి తావిచ్చింది. విడాకులు ఎవరికీ అంత సులభం కాదు. వృద్ధ జంటలు వీధి దాటుతున్నప్పుడు చేతులు పట్టుకుని ఉన్న ఆ హృదయాన్ని కదిలించే వీడియోలను మళ్లీ రూపొందించాలని కలలు కనేవారు ఇవేవీ ఊహించలేరు? అయినప్పటికీ కొన్నిసార్లు జీవితం మనం ఆశించినట్లుగా సాగదు. కానీ భార్యాభర్తలు దశాబ్దాల తర్వాత ఒకరి నుంచి ఒకరు విడిపోయినప్పుడు వారి జీవితంలో ఉద్విగ్నమైన భాగాన్ని పెద్ద, చిన్న విషయాల కోసం ఒకరిపై ఒకరు ఆధారపడి గడిపిన తర్వాత వారు విడిపోవటాన్ని ఎలా భరించగలరు? బంధాలను తెంచుకోవడానికి వారిని ఏది ప్రేరేపిస్తుంది? విడిపోతే వారు ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటారు?- అంటూ రచయిత్రి హీనా ఖండేల్వాల్ ఆ పోస్ట్ లో చర్చించారు. దీనికి అభిషేక్ లైక్ కొట్టడంతో మీడియాలో అది పెద్ద చర్చకు తెర తీసింది. ఇప్పుడు అమితాబ్ తనదైన శైలిలో జీవితం గురించి వర్ణించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9441626873, 8333857773